18వ వసంతంలోకి
# సూర్య అన్నమయ్య
శుక్రవారం 21 మార్చి 2025 : పేజీలు 8

## చిట్వేలిలో ఆధార్ కష్టాలు ప్రభుత్వ ఆధార్ సెంటర్లు మూత



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్లు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును అప్డేట్ చేయించుకోవాలని ప్రభుత్వం పదేపదే హెచ్చరిస్తూ ఉన్నప్పటికీ ప్రత్యేకంగా క్యాంపులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్నప్పటికీ చిట్వేలి మండలంలో అసలు ఆధార్ సెంటర్లో పనిచేయకపోవడం పై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి ప్రభుత్వం నగిరిపాడు పోలేపల్లి చిట్వేలి ఆధార్ సెంటర్లు సచివాలయాలలో మంజూరు చేసిన విషయం తెలిసినదే నగిరిపాడు పోలేపల్లి ఆధార్ సెంటర్లో నెలరోజుల పై నుండి పనిచేయకపోవడంతో కనీసం అధికారులు తిరిగి ఆధార్ సెంటర్ లను పునరుద్ధరించాలని ఆలోచన ఉందో లేదో తెలియదు కానీ ప్రజల కష్టాలు మాత్రం తీర్చేవారు అధికారులు ఇక్కడ కనబడడం లేదని ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తక్షణమే జిల్లాస్థాయి ఉన్నతాధికారుల స్పందించి ప్రభుత్వ ఆధార్ సెంటర్లు పనితీరు మెరుగుపరిచే విధంగా ఆదేశాలు జారీ చేసి నగిరిపాడు పోలేపల్లి ఆధార్ సెంటర్లో తిరిగి అమలులోకి తీసుకురావాలని ప్రజల్లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



## నిరుద్యోగ యువత కోసం
# "ది లీడర్"



### జాబ్ మేళాలతో నిరుద్యోగుల్లో ఆనందం

2లో

- యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయం అంటున్న పంతగాని...
- చిట్వేలి మండలంలో 200 మందికి ఉద్యోగాలు..
- జాబ్ మేళాకు పోటెత్తున్న యువత...
- రుణపడి ఉంటామంటున్నా నిరుద్యోగులు...
- ప్రభుత్వానికి అండగా ఉండాలంటున్నా నరసింహ ప్రసాద్....
- మరిన్ని జాబ్ మేళాలతో యువతకు అండగా ఉంటాను అంటున్న పంతగాని...
- చిట్వేలి పద్మావతి హైస్కూల్లో జాబ్ మేళాకు అనూహ్య స్పందన...

నేటి సమాజంలో పవర్ ఉంటేనే లైట్ వెలుగు. పవర్ లేకుంటే అంతా అంధకారమే. అలాగే రాజకీయాలలో కూడా నాకు పవర్ ఇస్తేనే పనిచేయగలం అని చెప్పే నాయకులను చూసుంటారు కానీ తనకు పవర్ లేకపోయినా, తనకు చేతనైనంత మేర తన సొంత నియోజకవర్గంలో మంచి చేయాలనే నాయకులు కొందరు ఉంటారు. అలాంటి నాయకుల్లో ఒక్కరే టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్. ఈయన చాలామందికి సుపరిచితుడు, వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో టిడిపి నాయకులు నోరెత్తడానికి కూడా భయపడే పరిస్థితుల్లో కూడా ప్రతిపక్ష పార్టీలో తన మాటలతో, సోషల్ మీడియాలో, వ్యంగకరమైన పాటలతో, పదునైన మాటలతో వైసిపి ప్రభుత్వాన్ని ఇరుకన పెట్టి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు. అయితే గత ఎన్నికల్లో కూటమి సర్దుబాటులో ఆయనకు టికెట్ రాకపోయినా, తాను రైల్వే కోడూరు ప్రజల కోసం ఏదో ఒకటి చేయాలని ఒక సిన్సియర్ టిడిపి నాయకుడిగా నిరుద్యోగ యువత కోసం నడుంబిగించారు. అందుకే నిరుద్యోగ యువత కోసం "ది లీడర్ "అని పలువురు నిరుద్యోగులు కొనియాడుతున్నారు.






## పాపం అంటే పగ పట్టారే!

### -దివ్యాంగుడని ఆశ్రమిచ్చారు... -చివరకు ఆశ్రమిచ్చిన వారి స్థలంకే ఎసరు పెట్టారు..

### -సాకులు చెప్పి జేబులు నింపుకుంటున్న అధికారులు

**రామాపురం, మేజర్ న్యూస్:** ప్రస్తుత కాలంలో అయ్యో పాపం అంటే మన ఉనికికే ఎసరు వచ్చే పరిస్థితి దాపురించింది. మానవతా దృక్పథంతో ఒక దివ్యంగునికి ఆసరా కల్పించేందుకు సాయం చేస్తే ఏకంగా ఆసరా కల్పించిన వారి స్థలానికే ఎసరు వచ్చిన సంఘటన రామాపురం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కుమ్మరపల్లి పంచాయతీ సురకవాండ్ల పల్లెకు చెందిన నందలూరు రామాంజనేయరెడ్డి, కోటిరెడ్డి లు అదే గ్రామానికి చెందిన ఒక దివ్యాంగుడు జీవనోపాధి కొరకు చిల్లర కొట్టు పెట్టుకోవడానికి కొద్దిగా వారి ఇంటి జాగానందు స్థలం ఇచ్చారు. ఇప్పుడు అక్కడ గ్రామానికి త్రాగునీటి సమస్య తీర్చడానికి బోరు వేయగా నీళ్లు పుష్కలంగా పడ్డాయి. నీళ్లు పుష్కలంగా పడడంతో



కోటిరెడ్డి మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి విషయం తీసుకువెళ్లి మండిపల్లి నాగిరెడ్డి ట్రస్టు ద్వారా అక్కడ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కానీ రాజకీయ గ్రహణం తోడై వ్యక్తి వైసీపీ కార్యకర్త కావడం వారి కోడలు గత వైసిపి ప్రభుత్వం లో వాలంటరీగా ఉండి తన రాజకీయ చతురతతో దివ్యాంగుడు అని సాకు పెట్టి చిల్లర కొట్టు బంకు ఖాళీ చేయకుండా కొంతమంది కుల సంఘాలతో మరియు నకిలీ

మిగతా 2లో

## అంబులెన్స్ వచ్చేది ఎప్పుడో...!

### -సమయానికి అంబులెన్స్ లేక ఎన్నో ప్రాణాలు గాల్లోకి...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో రోగులు, క్షతగాత్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి అంబులెన్స్ మూడు సంవత్సరాల క్రితం ప్రమాదానికి గురై మూలన పడింది. అప్పటి నుంచి మరమ్మతులు చేయలేదు. తరువాత కొన్నిరోజులక్రితం మరొక అంబులెన్స్ ఏర్పాటు చేశారు. అది కూడా రోడ్డు ప్రమాదాన్ని గురి కావడంతో అప్పటి నుండి ఎటువంటి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాల నుంచి మెరుగైన వైద్యం కోసం మదనపల్లి, తిరుపతి తదితర వైద్యశాలలకు తరలించడానికి ఎన్నో వ్యయప్రయాసలు ఎదుర్కోవలసి వస్తున్నదని రోగులు పేర్కొంటున్నారు. జిల్లా సరిహద్దు కావడంతో సత్యసాయి జిల్లాలోని పలుగ్రామలు నుండి రోగులు వస్తూ ఉంటారు. జాతీయ రహదారి కావడంతో రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వస్తోంది. పిటిఎం, తంబళ్లపల్లెట, బీ కొత్తకోట, తనకల్లు మండలంలో ఉన్న అంబులెన్స్ వాహనం సరైన సమయానికి రాకపోగా క్షతగాత్రులు కోసం ప్రత్యామ్నాయం చూపే లోపు పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటూ గాల్లో కలిసిపోతున్నాయి. అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇప్పటికైనా అంబులెన్స్ వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## బీజేపీ సంస్థాగత సమావేశం

**-సాయిలోకేష్ అధ్యక్షతన, ముఖ్య అతిథి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర కార్యదర్శి జోనల్ ఇన్చార్జ్ బిట్ల శివ ఆధ్వర్యంలో సమావేశం**



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** మదనపల్లె కేంద్రంగా రామ తులసమ్మ కళ్యాణ మండపంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షతన, ముఖ్య అతిథి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి, రాష్ట్ర కార్యదర్శి జోనల్ ఇన్చార్జ్ బిట్లశివ న్నారాయణ ముఖ్య అతిధులుగా, భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా వ్యాప్త మండల అధ్యక్షులు మరియు పూర్వ పదాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయి, శ్రేణులు, మరియు నాయకులు, పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ పటిష్టతకు తీసుకోవలసిన చర్యలు మరియు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాల గురించి చిట్ట చివరి గడప వరకు తీసుకుపోవలసిన ఆవశ్యకతను, మరియు ఎన్డిఏ గవర్నమెంట్ రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమము, పొత్తు ధర్మాలను చాలా గొప్పగా దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.



## గ్రామపంచాయతీ ఆదాయం రూ.2,15,000

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ లావణ్య అధ్యక్షతన గురువారం బహిరంగ వేలం నిర్వహించారు ఈ వేలం పాటలో షేక్ ఆరిఫుల్ల బస్టాండ్ గేటు141000 ఆయన దక్కించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి లక్కిరెడ్డిపల్లి బస్టాండ్ గేటు ప్రజలకు ఉచితంగా ఒక సంవత్సరం సొంత నిధులతో పంచాయతీకి కట్టివేశారు పంచాయతీ కాంప్లెక్స్ కాంప్లెక్స్ ఆదాయం 75000 పంచాయతీకి ఆదాయం 215000 ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువ విద్యా కెరటం ఆత్మహత్య....

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :**తమకు చదువు లేకపోయినా తమ బిడ్డలు విద్యలో రాణించాలని ఆశించిన ఓ నిరుపేద రైతు కుటుంబం కష్టపడి చదివించిన కుమారుడు అకారణంగా మృత్యువాత పడి ఆ తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చిన విషాదకర సంఘటన మండలంలో చోటుచేసుకుంది. తంబళ్లపల్లి మండలం గుండ్లపల్లి పంచాయతీ పెద్దవేమన్న గారి పెద్దవీరభద్ర కుమారుడు నవీన్ కుమార్ (24) తమ తల్లిదండ్రుల ఆశయ సాధనకు కష్టపడి చదివి అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేసి తాత్కాలికంగా తంబళ్లపల్లె మండల కేంద్రంలో పుడమి కిసాన్ మార్ట్ లో అకౌంటెంట్ గా గత రెండేళ్లుగా పనిచేస్తున్నాడు.ఈ పుడమి కిసాన్ మార్ట్ లో మేనేజర్ తో పాటు ఇరువురు కింది స్థాయి సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ కోవలో బుధవారం సాయంత్రం పుడమి సంస్థ వ్యాపార లావాదేవీలపై రాత్రి పది గంటల వరకు ఆడిట్ నిర్వహించారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో స్వగ్రామం చెట్లవారిపల్లి చేరుకున్నాడు. ఉదయం 6 గంటలకే కిసాన్ మార్ట్ కు చేరుకొని దుకాణం తెరిచి వెనుక వైపు గల మెట్ల వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నవీన్ కుమార్ తండ్రి పెద్ద వీరభద్ర ఫిర్యాదు మేరకు ఎస్ఐ లోకేష్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని కిసాన్ మార్ట్ కు చెందిన రికార్డులు పరిశీలించారు. అనంతరం నవీన్ కుమార్ మృతదేహానికి వీఆర్వో నాగరాజు సమక్షంలో పంచనామా నిర్వహించి అనుమానాస్పద కేసుగా నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. తల్లిదండ్రులతోపాటు కుటుంబ సభ్యులు నవీన్ కుమార్ మృతికి పుడమి కిసాన్ మార్ట్ ఆడిట్ లో 23 లక్షలు లెక్కలు తారుమారు అయ్యి ఇందులో అమాయకుడైన మా బిడ్డను ఇరికించారని ఆరోపిస్తున్నారు. నవీన్ కుమార్ ఎలాంటి తప్పు చేయకపోయినా అతనిపై నిష్కారణంగా ఆరోపణలు రావడం సహించలేక నవీన్ కుమార్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని అతని మృతికి పుడమి కిసాన్ మార్ట్ యాజమాన్యం కారణమని ఆరోపించారు. నవీన్ మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించగా చెట్లవారిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# నిరుద్యోగ యువత కోసం "ది లీడర్"

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మాట చెప్పాం, చేతిలో పవర్ ఉందా లేకున్నా మాట నిలబెట్టుకోవాలి, ఎన్నికల సమయంలో షోలు చేయడం కాదు, ఎన్నికలు అయిపోయిన తర్వాత కూడా ప్రజలకు అండగా ఉన్నవాడే నిజమైన నాయకుడు. అందుకే 2019 ఎన్నికల్లో తాను ఇచ్చిన మాట కోసం, 2024లో తనకు పోటీ చేసే అవకాశం దక్కకపోయినా నియోజకవర్గ ప్రజల మంచి కోసం నిరుద్యోగ యువత కోసం టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ రైల్వే కోడూరు నియోజవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తూ అందరిని ఆకట్టుకుంటున్నారు. ఒక వారం క్రితం రైల్వే కోడూరు నియోజవర్గ కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించి దాదాపు 400 నుంచి 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ప్రస్తుతం చిట్వేలి మండలం లోని పద్మావతి హై స్కూల్ నందు జాబ్ మేళా ఏర్పాటు చేసి మహర్షి అభ్యుదయ సేవా సంస్థ వారి సహకారంతో, మోటరోలా కంపెనీలో మరో 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. మరి నన్ను నమ్మిన ప్రజల కోసం, తాను ఇచ్చిన మాట కోసం నిలబడే వారినే నిజమైన లీడర్ అంటారు. అందుకే పవర్ ఉందా లేకున్నా లీడర్ అంటే ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని పంతగాని ని లీడర్ గా టిడిపిలో మంచి పేరు ఉంది. గురువారం జరిగిన జాబ్ మేళాలో పలువురు నిరుద్యోగ యువత ఆయనకు కృతజ్ఞతలు చెబుతున్న తీరు చూస్తుంటే రైల్వే కోడూరు నియోజకవర్గంలోనే కాకుండా మిగిలిన ప్రాంతాలలో కూడా ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగం లేక అవస్థలు పడుతున్నారని స్పష్టంగా అర్థమవుతుంది.

**మీకు నేను అండగా ఉంటా, పరిశ్రమల యాజమాన్యాలను నేనే వేడుకుంటా : పంతగానీ**

రైల్వే కోడూరు నియోజకవర్గం నిరుద్యోగుల కోసం తాను అండగా ఉంటానని, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సహకారంతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమల యాజమాన్యాల వద్దకు వెళ్లి నేనే వేడుకుంటానని, మా నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తానే ప్రతి పరిశ్రమ తలుపు తడతానని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. జాబ్ మేళాలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఉద్యోగం పొందవచ్చని, ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి రుణపడి ఉండాలని, అలాగే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న పరిశ్రమలకు అండగా ఉండాలని, అలాగే తాము చదువుకున్న చదువుకు, కుటుంబానికి అండగా ఉండాలని, భవిష్యత్తును కష్టపడి బంగారమయం చేసుకోవాలని ఆయన సూచించారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పంటలకు కొదవ లేకపోయినా పరిశ్రమలకు కొదవ ఉందని, అది నాయకుల తప్పో, అధికారుల తప్పో తనకు తెలియదని, కానీ తనకు చేతనైనంతగా తప్పనిసరిగా నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మాత్రం కృషి చేస్తానని, తన నియోజకవర్గంలోని యువతకు ఎంతో కొంత మేలు చేస్తే ఒక నాయకునిగా తనకు కూడా సంతృప్తి కలిగిస్తుందని, అవకాశాలు వస్తాయా రావా అనే విషయం కాకుండా ప్రజలకు తాను ఎంత మేలు చేశాను అన్నదే తనకు ముఖ్యమని, భవిష్యత్తులో కూడా మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలతో కలిసి, పలువురి సహకారంతో జాబ్ మేళాలు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

### ప్రభుత్వానికి రుణపడి ఉంటాము



తనకు ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు ఎంతో రుణపడి ఉంటామని, చదువుకొని ఏం ఉద్యోగాలు చేయాలో తెలియక గల్ఫ్ బాట పట్టేందుకు సిద్ధమయ్యామని, నరసింహ ప్రసాద్ చొరవ తీసుకొని తమకు జాబ్ మేళా ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశం కల్పించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి, ప్రభుత్వానికి రుణపడి ఉంటాము.

**వినయ్, ఉప్పరపల్లి, రైల్వే కోడూరు**

### సీఎం చంద్రబాబుకి, నారా లోకేష్‌కి ధన్యవాదాలు



పంత గాని నరసింహ ప్రసాద్ అన్నకి, ప్రభుత్వానికి, మోటోరోలా కంపెనీ వారికి, మహర్షి అభ్యుదయ సంస్థకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, తనకు ఎటువంటి అండ లేకపోయినా, తాను ఏదో ఒక పని చేసుకుని బతకాలని నిర్ణయించుకున్నానని, అయితే జాబ్ మేళా ఏర్పాటు చేసి తనకు గౌరవంగా బతికేందుకు ఒక ఉద్యోగం కల్పించి, ఒక మహిళగా నన్ను నా కాళ్ళ మీద నిలబడేలా చేసినందుకు జీవితాంతం నరసింహ ప్రసాద్ అన్నకి రుణపడి ఉంటానని, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,నారా లోకేష్ కి పరిశ్రమలు తెస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**రెడ్డమ్మ, రాఘవరాజపురం, రైల్వే కోడూరు**

### ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



ఉద్యోగం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని, ఉద్యోగం రాకపోతే గల్ఫ్ బాట పడదామని నిర్ణయించుకుందామని, అయితే రైల్వే కోడూరు నియోజకవర్గ యువత కోసం చిట్వేలి మండలంలో జాబ్ మేళా ఏర్పాటు చేసి తనకు ఉద్యోగ అవకాశం కల్పించిన నరసింహ ప్రసాద్ కి, కంపెనీ వారికి, నిర్వాహకులకు, ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.

**శివశంకర్, అనుంపల్లి, చిట్వేలు మండలం.**

## పాపం అంటే పగ పట్టారే!

**(మొదటి పేజీ తరువాయి)**మాయ గాళ్ళను ఉపయోగించుకొని జిల్లా ఉన్నతాధికారులను అధికారులను మధ్య పెట్టి తమ వైపు మాట్లాడుతున్నారని బంకు ఖాళీ చేయకుండా అక్కడ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనీయకుండా అడ్డుపడుతున్నారు. సురకవాండ్లపల్లి గ్రామం కుంట పోరంబోకు క్రింద ఉన్నది వాస్తవమే కానీ గ్రామస్తులంతా అక్కడ నివాసాలు ఏర్పరచుకున్నారు. దానిలో భాగంగా రామాంజల్ రెడ్డికి కోటిరెడ్డి , దివ్యాంగుడు కూడా నివాసం ఏర్పరచుకున్నారు.సదర్ వ్యక్తి నివాసం రోడ్డుకు కొద్దిగా దూరంగా ఉండడంతో గతంలో రామానుజలు రెడ్డి కోటిరెడ్డిలు నివాస స్థలం రోడ్డుకు ఉండడంతో దివ్యాంగుడు రామాంజులు రెడ్డి దగ్గరికి వెళ్లి నేను దివ్యాంగుడని మాకు మీ ఇంటి ముందర కొద్దిగా చిల్లర కొట్టు బంకు పెట్టుకోవడానికి కొద్దిగా స్థలం అని అడిగారు. వారు ఏదో పాపం అని దయ చూపి స్థలం ఇచ్చారు. అయితే సదరు వ్యక్తి కోడలు గత ప్రభుత్వంలో వాలంటరీ గా ఉండి రామాంజులు రెడ్డి ని ఆ స్థలంలో ఇంటి నిర్మాణం కూడా చేయకుండా కుంట పరం పోగు అని చెప్పి కోర్టుకు వెళ్లి రామానుజలు రెడ్డి ఇంటి నిర్మాణాన్ని ఆపించేసాడు. ఇప్పుడు ఆ స్థలంలో పదిమందికి ఉపయోగపడే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తుండడంతో దాన్ని కూడా రాజకీయం అంటగట్టి వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అడ్డు తగులుతున్నాడు. పదిమందికి ఉపయోగపడే విధంగా ఏదైనా నిర్మాణం చేయాలంటే ప్రభుత్వ స్థలంలో ఎటువంటి ఆటంకం లేదు. కానీ ఇక్కడ జిల్లా అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు కోర్టు మీద సాకు చెప్పి అక్కడ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి వీల్లేదు అని ప్రతిపక్ష వైసిపి పార్టీలో ఉండి రాజకీయాన్ని ఉపయోగించి దివ్యాంగుడు వ్యక్తి వైపు మొగ్గు చూపుతున్న అధికారులు తీరు చూస్తుంటే వీరు కూడా లంచానికి అలవాటు పడ్డారేమో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



మా గ్రామంలో ఫ్లోరైడ్ సమస్యతో చాలామంది దివ్యాంగులుగా మారిపోయారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి మా గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయడంతో చాలా సంతోషపడ్డాము కానీ దేరంగుల వెంకటరమణ అనే వ్యక్తి దివ్యాంగుడని సాకు చూపించి తన స్వార్థ రాజకీయాలకు కోసం మా గ్రామంలో అందర్నీ ఇబ్బంది పెడుతున్నారని పదేపదే అధికారులకు విన్నవించుకోగా అధికారులు కూడా ఎంతసేపు దివ్యాంగుడు అని సాగు చూపించి అతని వైపే మొగ్గు చూపుతున్నారు కానీ గ్రామంలోకి వచ్చి ఏ అధికారి కానీ విచారణ చేయకుండా దివ్యాంగుడు దీరంగుల వెంకటరమణ మాటలు విని మాకు మంజూరైన మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని సురకవాండ్లపల్లె ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మీ దగ్గర బాలకార్మికులున్నారా -తప్పవు మీకు సంకెళ్లు"




**పీలేరు మేజర్ న్యూస్ :** పాన్ ఇండియా రెస్క్యూ ,రిహాబిలిటేషన్ క్యాంపెయిన్ ప్రోగ్రాం అగైనెస్ట్ చైల్డ్ లేబర్... అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ పాన్ ఇండియా బాల కార్యక్రమం కార్మిక (రెస్క్యూ రిహాబిలిటేషన్ ) నిర్మూలన మరియు పునరావాస కార్యక్రమం గురువారం అన్నమయ్య జిల్లా , పీలేరు మండలం పీలేరు నందు లేబర్ డిపార్ట్మెంట్ లేబర్ ఆఫీసర్ కే.ఆర్. ఆనందబాబు మండల విద్యాశాఖాధికారి 1 లోకేశ్వర్ రెడ్డి మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ పీలేరు కరా లీగల్ వాలంటీర్ గెట్టప్ప , వైద్య శాఖ రాజమ్మ చైల్డ్ హెల్ప్ లైన్ 1098,లావణ్య తో పాటు "గ్రేట్ విజన్ సొసైటీ - జివియస్" స్వచ్ఛంద సేవ సంస్థ" ల సంయుక్త సమన్వయంతో జిల్లా కలెక్టర్ వారి సౌజన్యంతో పీలేరు, పట్టణ పరిసర ప్రాంతాలలో బాల కార్మిక నిర్మూలన బాల కార్మిక చట్టం అవగాహన గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ కె.ఆర్ ఆనందబాబు మాట్లాడుతూ బాల కార్మికులను ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని అలా ప్రోత్సహించినవారు జైలుశిక్ష జరిమానాలతో శిక్షిం పబడతారని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మండల పరిసర ప్రాంతాల్లో బడి బయట పిల్లలు శాతం తగ్గిందని ప్రతి ఒక్కరిని బడిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఇంకా ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే అందరినీ బడిలో ఉండేలా చేస్తామని అన్నారు. బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ (నిషేధ నియంత్రణ)చట్టం 1986 మరియు సవరణ చట్టం 2016 సెక్షన్ :3 14 సంవత్సరాలు నిండిన 18 సంవత్సరాల వయసు పూర్తి గాని కౌమార వయస్సులో ఉన్న వారి చేత నిర్దేశిత ఏ ,బి షెడ్యూల్లో పేర్కొన్న నిషేధిత ప్రమాదకర వృత్తులు మరియు ప్రక్రియలో పనిచేయించుకోవడం లేక పనిలోపలికి అనుమతించడం పూర్తిగా నిషేధించడమైనది. పై సెక్షన్లో ఉల్లంఘించిన వారికి ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల శిక్ష 20 వేల నుండి 50 వేల వరకు జరిమైనా విధించబడుతుంది లేదా శిక్ష మరియు జరిమానా రెండు కూడా విధించబడును.. కావున.. ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి బిడ్డ బడిలోనే ఉండాలని ప్రతి బిడ్డకు సరైన పోషకాహారం అందించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్థానికులు కాకుండా వలస వచ్చిన వారు ఎవరైనా ఉంటే పునరావా సంతో పాటు విద్య వైద్యం సకల సౌకర్యాలు మా సంస్థ ద్వారా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్, మరియు గ్రేవిజన్ సొసైటీ మహిళ కోఆర్డినేటర్లు రాణమ్మ జీవీఎస్ విద్యాదీపం ఉపాధ్యాయురాలు జీవీఎస్ కార్యాలయ సిబ్బంది నందిపాటిరూపతోపాటుఅన్ని శాఖల సమన్వయకర్తలు, ప్రతినిధులు... పాల్గొన్నారు.ఈకార్యక్రమం సక్రమంగా జరగడానికి దోహదపడుతున్న అన్ని శాఖల వారికి పాత్రికేయులకు అనుబంధ శాఖలకు కృతజ్ఞతలతో కార్యక్రమం పీలేరు అజంతా మిట్ట ఎల్బీఎస్ రోడ్,మదనపల్లె రోడ్,ల నందు అవగాహన కల్పించి నందు కార్యక్రమం ముగిసినది...

# అంకిశెట్టిపల్లి ఉపసర్పంచ్ సురేష్ మృతి పార్టీకి తీరనిలోటు

– వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి పంచాయతీఉపసర్పంచ్సురేష్బాబు అనారోగ్యంతో మృతి చెందారు.దీంతో గురువారం సురేష్ బాబు భౌతిక కాయానికి వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పూల మాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకుడిగా,అంకిశెట్టిపల్లి ఉపసర్పంచుగా సురేష్ బాబు విశేషమైన సేవలు అందిం చారన్నారు.పార్టీకార్యక్రమాల్లోచురుగ్గా పాల్గొనే వాడని,ఇటువంటి యువనాయ కులను కోల్పోవడం పార్టీకి తీరని నష్టమ న్నారు.ఆ భగవంతుడుసురేష్బాబు కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించాలని,ఆ కుటుంబానికి అన్నివిధాలాఅండగాఉంటామనిహామీ ఇచ్చారు.అంకిశెట్టిపల్లిసర్పంచ్ శరత్ రెడ్డి,కౌన్సిలర్ ఈశ్వర్నాయక్,చిప్పిలిమల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు పేదలకు పెంచాలి




**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం నాడు అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప మాట్లాడుతూ జిల్లాలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ మిగులు భూములు దళితులకు గిరిజనులకు వ్యవసాయ కూలీలకు సన్నకారు చిన్న కార్ రైతులకు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ చేయాలని కోరారు. రంగారావు భూ కమిటీ సిఫారసుల అమలు చేయాలని జిల్లాలో ఫ్రీ హెూల్డ్ భూములు పేద దళిత గిరిజనులకు పంపిణీ చేయాలని జిల్లా వ్యాప్తంగా ఇటు రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట ఓబులవారిపల్లి రైల్వే కోడూర్ తంబాలపల్లి నియోజకవర్గం లోని ములకలచెరువు గుడుపల్లి వద్ద చెన్నప్ప భూములు 270 ఎకరాలు పేదలకు పంపిణీ చేయాలని పోరాటాలు నిర్వహిస్తున్నా మన్నారు. అలాగే ఓబులవారిపల్లి మండలం వైకుంట పంచాయతీ బాల్ రెడ్డి గారి పల్లి వద్ద ఉన్న 200 ఎకరాలు భూములు పేదలకు పంచాలని పోరాటాలు కొనసాగుతు న్నాయని పుల్లంపేట మండలం రంగంపల్లి పంచాయతీ కరేపాకు రాజు పల్లి వద్ద ఉన్న యానాదులకు 100 ఎకరాల బంజర భూములు పంచాలని పోరాటం చేస్తున్నామని గత ప్రభుత్వంలో ప్రభుత్వం మిగిలిపోములు ఫ్రీ హెూల్డ్ కింద చేయడం వలన దళిత గిరిజనులు నష్టపోయారని వాటిని వెంటనే రద్దుచేసి పేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.జిల్లాలో కొన్ని మండలాల్లో రెవెన్యూ యంత్రాంగం భూస్వాములకు ధనవంతులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వంద పలుకుతూ పేదల కడుపులో కొట్టి పెద్దలకు పంచుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చెరువులు వాగులు, వంకలు కబ్జాల గురయ్యాయని వాటిని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ చేపట్టాలని ప్రతి పేద కుటుంబానికి ఒక హెక్టార్ చొప్పున పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు జయరామయ్య వినయ్ కోలార్ పల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం వెంకటరమణ మల్లిక వెంకటరమణ పుల్లంపేట మండల అధ్యక్ష కార్యదర్శులు వెలుగురమణవెంకట నరసమ్మ తంబాలపల్లి నియోజకవర్గ నాయకులు శంకర మదనపల్లి నియోజకవర్గ నాయకులు మునికాటయ్య రామప్ప లక్ష్మమ్మ కుమారి పాల్గొన్నారు.

# అధికారులను బ్లాక్ మెయిల్ చేయడం సరికాదు : తహసిల్దార్ భీమేశ్వరరావు




**పీలేరు మేజర్ న్యూస్ :** మాల మహానాడు నాయకులు వారు చెప్పిన పనులు చెప్పినట్లుగా చేయనందుకే తనపై అసత్య, అనైతిక ఆరోపణలు చేస్తున్నారని పీలేరు తహసిల్దార్ భీమేశ్వరరావు గురువారం సాయంత్రం తెలిపారు.ఒక పొసెషన్ సర్టిఫికెట్ మంజూరులో తహసిల్దారు తమను వేధించడమే కాకుండా చులకనగా ప్రవర్తించారని నిన్న మాల మహానాడు నాయకులు ఆరోపించిన విషయం విధితమే. ఈ విషయంపై గురువారం తహసిల్దారు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. ఆయన కథనం మేరకు పీలేరు పట్టణం లక్ష్మీపురం కాలనీకి చెందిన కే.రమేష్ అనే వ్యక్తికి అతని ఇంటిపై పొసెషన్ సర్టిఫికెట్ కావాలని మాల మహానాడు నాయకులు తనకు వినతి పత్రం రూపంలో కోరారన్నారు.వారి విజ్ఞప్తి మేరకు తాను సదరు ఇంటిని క్షేత్ర పరిశీలన చేసి ఫీల్డ్ వెరిఫికేషన్ రిపోర్ట్ ఇవ్వమని సంబంధిత వీఆర్ఓను ఆదేశించానన్నారు.వీఆర్వో పరిశీలనలో రమేష్ ఇల్లు ప్రస్తుతం సర్వేనెంబర్ 290/2, 290/3ఎ పరిధిలో ఉన్నదని తేలిందన్నారు. కానీ ఆ ఇల్లు సర్వేనెంబర్ 290/1బిలో ఉన్నట్లు రికార్డుల్లో ఉందన్నారు. సర్వే నంబర్లలో వ్యత్యాసం వుండడంతో పాటు పీలేరు పట్టణ పరిధిలో పొసేషన్ సర్టిఫికెట్లు ఇవ్వరాదని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు ఉండడంతో తాము రమేష్ అర్జీని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నామన్నారు. ఆ ఇంటిపై బ్యాంకు రుణం తీసుకోవాలన్న ఆతృతతో ఉన్న అర్జీదారునికి, మాల మహానాడు నాయకులకుకి తన పనితీరు నచ్చలేదన్నారు. దీంతో వారు తనపై ఆగ్రహించి కులాన్ని ఆపాదించార న్నారు.తాను 1990లో గ్రూప్ పరీక్షల ద్వారా రెవెన్యూ సర్వీసులలోకి ప్రవేశించి అంచలంచెలుగా ఎదిగి తహసిల్దార్ స్థాయికి వచ్చానన్నారు. ప్రతి పనికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలు, పని దినాలు ఉంటాయని, వాటిని అనుసరించి తాము పని చేస్తూ ఉంటామన్నారు. తాము ఎవరికీ అనుకూలము, వ్యతిరేకము కాదన్నారు. పీలేరు రెవెన్యూ శాఖలో జరిగిన అవకతవకల కారణంగా చాలామంది అధికారులు ఉద్యోగాలు కోల్పోయారని ఆయన గుర్తు చేశారు. ఆ దుస్థితి తనకు రాకూడదన్న లక్ష్యంతో ప్రతి పనిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఆమోదిస్తున్నాన న్నారు.ఆ విషయాన్ని అర్థం చేసుకుని ప్రజలకు మంచి పరిపాలన అందించేందుకు సహాయ పడాల్సిన కుల సంఘాల నాయకులు వ్యతిరేక దిశలో పనిచేస్తుండడం శోచనీయమన్నారు.ప్రభుత్వ నిబంధనలను పాటించడమే పెద్ద తప్పు చేసినట్లుగా తనపై సామాజిక మాధ్యమాలలో అసత్య, అనైతిక ఆరోపణలు చేస్తూ మనో ధైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేయడం శోచనీయమ న్నారు. గతంలో జరిగిన ఆక్రమణల పరిశీలన చేపట్టి నప్పటి నుంచి తనపై చాలామంది వ్యక్తులు రకరకాల పద్ధతుల్లో ఒత్తిళ్లు తెచ్చి వారికి అనుకూలంగా రిపోర్టులు తయారు చేసుకోవాలని చూస్తున్నారని, ఫోన్లో బెది రింపులు, ఇంటి దగ్గరకు వచ్చి వార్నింగ్ ఇవ్వడాలు వంటివి అయ్యాయని ఆయన వాపోయారు. ఈ నేపథ్యంలో తనకు సహాయకారిగా ఉండాల్సిన మాల మహానాడు నాయకులు కూడా అసత్య ఆరోపణలు చేయడం తనను బాధించిందన్నారు.ఈ బెదిరింపుల ధోరణి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పీలేరుకు రావడానికి ఏ అధికారి ఆసక్తి చూపించక పోవచ్చునన్నారు. ఇప్పటికే పీలేరు అంటే అందరూ భయపడే పరిస్థితి ఉందన్నారు.

**ప్రభుత్వ అధికారులపై అనైతిక, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు... పీలేరు అర్బన్ సిఏ యుగంధర్**

ప్రభుత్వ అధికారులను అదేపనిగా టార్గెట్ చేసుకొని కొంతమంది నాయకులు కొన్ని సంస్థల కార్యకర్తలు అనుచిత అనైతిక వ్యాఖ్యలు చేస్తున్నారని పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవ చేయడానికి ఉంటారని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవడం పౌరుల హక్కు అని ఆయన తెలిపారు. ఈ పరంపరలో కొంత మందికి కొంత ఆలస్యంగా పనులు చేసే అవకాశం ఉంటుందని, అంత మాత్రం చేత అధికారులను చిత్తశుద్ధిని శంకించడం, ఏక వచనంతో సంబోధించడమే కాకుండా దూషణలకు పాల్పడడం, సామాజిక మాధ్యమాలలో వీడియోలు పెట్టడం, గ్రూపుల్లో మెసేజులు పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు.అటువంటి వ్యాఖ్యలు చేసే వారిపై భవిష్యత్తులో కఠినంగా వ్యవహరిస్తామని, ఆయా గ్రూపుల అడ్మిన్ లను కూడా ఆ వ్యాఖ్యలకు బాధ్యులుగా చేర్చి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లాలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ శుక్రవారం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, మాసాపేట నందు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు 30 ప్రముఖ కంపెనీలు అభ్యర్థుల చెంతకు రావడం జరుగుతుందని జిల్లాలోని నిరుద్యోగయువతీయువకులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. జాబ్ మేళాలో 2000 ఉద్యోగాలుభర్తీచేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటలకు అభ్యర్థులు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల కు చేరుకొని తమ వివరాలునమోదుచేసుకోవాలన్నారు. మండిపల్లినాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో అభ్యర్థులకుభోజనవసతి : జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరు కావడం జరుగు తుందని అభ్యర్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు.

- శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా
- అభ్యర్థుల చెంతకు 30 ప్రముఖ కంపెనీలు
- జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి
- మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో అభ్యర్థులకు భోజన వసతి
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# అంతరించిపోతున్న పిచ్చుక జాతిని కాపాడుకుందాం

– వాల్మీకిపురంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ





**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో "గ్రేస్ గార్డెన్ ప్రైవేట్"పాఠశాలలోవిద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ గతంలో పిచ్చుకలు పెంకుటిళ్లు,తాటాకు ఇళ్లతోపాటు చెట్లు,చేమ, మన నివాస ప్రాంతాల్లో ఉండేవన్నారు. పిచ్చుకలు వాటి గూళ్ళలో,చూరుల్లో గూళ్ళు కట్టుకొనిఇళ్ల ఆవరణల్లో పడి ఉండే బియ్యపు గింజలు,పప్పు గింజలు,ఇళ్లల్లో తిరిగే చిన్నచిన్న పురుగులు తినేవని కానీ నేడు అపార్ట్మెంట్లను నివాసాలుగా చేసుకుని వాటికి ఉండడానికి నివాసం లేకుండా చేశామన్నారు. పంట పొలాల్లో చల్లే పురుగుల మందులు,సెల్ టవర్స్ ద్వారా వచ్చే రేడియేషన్ కారణంగా పిచ్చుకలు పెద్దసంఖ్యలో అంతరించిపోతున్నాయన్నారు. మనవంతు బాధ్యతగా ఇంటి ఆవరణలలో, డాబాలపై తిండి గింజలు,నీళ్లుఏర్పాటుచేసివాటిజాతి అంతరించి పోకుండా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్లేకార్డులు చేతబట్టిర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలోకరస్పాం డెంట్ బాబుజాన్,ప్రిన్సిపాల్అయిషా భాను,ఉపాధ్యాయులు కృష్ణవేణి, లావణ్య, కాజల్,లిల్లీ మాథ్యూస్,సల్మా విద్యార్థులు పాల్గొన్నారు

# టమోటా రైతుల్ని ఆదుకోవాలి

– అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లారి – దళారీ వ్యవస్థలతో దగా పడుతున్న రైతులు

**పీలేరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోటమోటా రైతుల్ని గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వమే టమోటా కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్ని ఆదుకోవాలని, సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రిని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిరైతుల్నిఉద్దేశించి అసెంబ్లీలో విన్నవించారు. దక్షిణ భారతదేశంలోనే అతి అతిపెద్ద టమోటా మార్కెట్ లు మదనపల్లి కలకడ కలికిరి గుర్రంకొండ మండలాల్లో ఉన్నాయని, ఉమ్మడి చిత్తూరు జిల్లా 14 నియోజకవర్గాల్లోనే కాకుండా కడప అనంతపురం జిల్లాలో కూడా రైతులు టమోటా పంటను నమ్ముకుని లక్షల ఎకరాల్లోసాగు చేస్తున్నారని, అప్పులు చేసి పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి సమయంలో రైతుల్ని ఆదుకోవడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మార్కెట్ కమిటీ తరఫున రైతుల దగ్గరనుండి 10 నుండి 15 రూపాయల వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని ఆయన అన్నారు. రేయి అనక పగలు అనక కుటుంబ సభ్యులంతా కలిసి వ్యవసాయం చేస్తూ అప్పులు చేసి పంటలు పండించి గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్నారని, పంట పండించి మార్కెట్ కు తీసుకువెళ్తే అక్కడ దళారీలు, వ్యాపారస్తులు వందకిలోలటమోటాలకు10కిలోలు తీసుకుంటూ పై నుండి ముక్కులు పిండి కమీషన్లు



గుంజు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనాకూటమిప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా టమోటా పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల్ని ఆదుకోవాలని ఆయన తెలిపారు.

# విశ్వం కళాశాలలో ముగిసిన ఇంగ్లీష్ లెర్న్ ఈజీ ట్రైనింగ్ ప్రోగ్రాం

– విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ట్రైనర్ నరేష్ కుమార్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ లెర్న్ ఈజీ అనే కార్యక్రమం మేధా చిరంజీవి హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 21 రోజుల కోర్సును మొదటి సంవత్సరం బిటెక్ చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కోర్స్ నందు అనేక ఇంగ్లీష్ గ్రామర్ అంశాలను మరియు ఇంగ్లీషులో చక్కగా మాట్లాడే దానికి సరైన అవకాశాలు విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కోర్స్ ట్రైనర్ నరేష్ కుమార్ విద్యార్థులకు సులభతరమైనటువంటి సూచనలు ఇవ్వడం జరిగింది. దీని ఫలితంగా విద్యార్థులు చాలా చక్కగాగ్రామర్అర్థంచేసుకోవడం, ఇంగ్లీషులో వాక్యాలు తప్పులు లేకుండా రాయడం, స్టేజిపైకొచ్చి ధైర్యంగా ఇంగ్లీషులో మాట్లాడడం జరిగింది. ఈ ఇంగ్లీషు లెర్న్ ఈజీ కార్యక్రమం ముగింపు సమావేశానికి మేడా చిరంజీవి విద్యార్థులను ఉద్దేశించి, ఇంగ్లీష్ సరళంగాధారాళంగా మాట్లాడే దానికి మంచి సూచనలిచ్చారు. విశ్వం కాలేజ్ అధినేత చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మన విజయానికి ఇంగ్లీష్ వెన్నుముక అని ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి ఇంగ్లీష్ మన జీవితంలో కీలక పాత్ర వహిస్తుందని విద్యార్థులనుఉద్దేశించి చెప్పడంజరిగింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్ ప్రొఫెసర్ సిహెచ్ కళ్యాణి మరియు కో–ఆర్డినేటర్స్‌రామకృష్ణమిత్ర,డాక్టర్‌డి.సాయి లక్ష్మి,ఎస్.ఆర్షాద్అలీ,సి.హర్షిత, హెచ్వో డీస్ అండ్‌డీన్స్‌అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.



# మసీదులు దేవాలయాల వద్ద వీధిలైట్లు ఏర్పాటు చేయండి

సర్పంచ్ హాబీబ్ భాష



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరుమండలం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ హబీబ్ భాషమాట్లాడుతురంజాన్‌మాసం సందర్భంగా మసీదులు, దేవాలయాలు, చర్చిలు వద్ద వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని, తమ సిబ్బందినిఆదేశించారు. ముఖ్యంగా వేసవికాలం కావడంతో తాగునీటి కొరత లేకుండా చూడాలని ఆయన తెలిపారు. పట్టణంలో చేతిపంపులు మరమ్మత్తులు చేయిస్తామని పంచాయతీ పరిధిలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తేవాలని ఈ నెంబర్ కు 9885742148 ఫోన్ ద్వారా తెలియజేయాలని సర్పంచ్ హబీబ్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలోవార్డుమెంబర్ విక్టరీ వెంకటేష్, ఆబీద్,సానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, అసిస్టెంట్ మేస్త్రి రామయ్య, కాంట్రాక్ట్ మేస్త్రీలు ప్రతాప్ రెడ్డి, భాస్కర, ఎలక్ట్రిషన్లు ముబారక్, జిలాని, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ భీ,పఢాయిభీ"ట్రైనింగ్ క్లాసులు,3 రోజులు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ప్రాజెక్టు పుల్లంపేట మండలంలోని పోషణ భీ,పఢాయి భీ శిక్షణా తరగతులు .20 నుండి 23 వరకు పుల్లంపేట మండలం లోని అనంతంపల్లె హైస్కూల్‌నందుమూడురోజులుశిక్షణా కార్యక్రమం , సిడిపిఓ సౌభాగ్యమ్మ , అసిస్టెంట్ సిడిపిఓ సరళాదేవి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగింది .ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా 0.నుండి.3 సంవత్సరాలు పిల్లలకు నవచేతన 3 నుండి 8 సంవత్సరాల పిల్లలకు ఆధార్శీల గురించి పోషకాహారం మరియు విద్య గురించి అంగన్వాడి కేంద్రాలలో నైపుణ్యతను పెంపొందించడానికి గృహ సందర్శన గురించి దివ్యాంగుల పిల్లల ఎలా గుర్తించాలి పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి సూపర్వైజర్స్ మణెమ్మ,నిర్మలాదేవి,జయలక్ష్మమ్మ, సుబ్బలక్ష్మి, రత్నమ్మ ,శంకరయ్య ఈ ట్రైనింగ్ క్లాసు లునిర్వహించడం జరిగింది.



# అదనపు ఆర్థిక సాయంతో వేగవంతంగా ఇల్లు పూర్తి చేసుకోవాలి

**- బీసీ, ఎస్సీలకు రూ 50వేలు, ఎస్టీలకు రూ.75 వేలు - జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి శివయ్య**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ గృహ నిర్మాణ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సాయంతో వేగవంతంగా ఇల్లు పూర్తి చేసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి శివయ్య లబ్ధిదారులకు సూచించారు. గురువారం గాలివీడు మండలం ఉర్దూ స్కూల్ లేఅవుట్, ఎస్టి కాలనీ లేఅవుట్, రాయచోటి రూరల్ కాటిమాయ కుంటలలో సిబ్బందితో కలిసి వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేసుకోవడం, ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయం అంశాలలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి వారిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఒక గూడు కల్పించాలనే సదాశయంతో వివిధ దశల్లో నిర్మాణంలో ఆగిపోయిన బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఇండ్లను త్వరగా పూర్తి చేసు కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఇంటి యూనిట్ రూ.1.80 లక్షలకు అదనంగా బీసీ, ఎస్సీలకు రూ 50వేలు, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున అదనపు ఆర్థిక లబ్ది కలుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గాలివీడు మండలం ఉర్దూ స్కూల్ లేఅవుట్ నందు 8, ఎస్టి కాలనీ లేఔట్ లో 12, రాయచోటి రూరల్ కాట మాయకుంట అరుంధతి వాడలో 14 ఎస్సీ ఎస్టీ, బిసిల ఇండ్లు నిర్మాణాలలో ఉన్నాయని, వీటిని త్వరగా పూర్తి చేసుకోవాలని, బిల్లులు కూడా త్వరితగతిన చెల్లిస్తామని లబ్ధిదారులకు తెలిపారు. పేదలకు గూడు కల్పించడంలో ప్రభుత్వం చూపుతున్న చొరవ, అదనపు ఆర్థిక సహాయం అందజేయడంపై తమ హర్షాన్ని వ్యక్తం చేయడంతో పాటు పది రోజులలో నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకుంటామని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రమేష్ నాయక్, కంప్యూటర్ అసిస్టెంట్ సాహిల్, మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలను పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్





**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్:** పదవ తరగతి పరీక్షలు ముగిసిన అనంతరం చేపట్టనున్న స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలను గురువారంస్టేట్అబ్జర్వర్ మధుసూదన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ప్రభుత్వబాలికల ఉన్నత పాఠశాలలో చేపట్టనున్న స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు లతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో గాలి వెలుతురుతో పాటు భద్రత ఏర్పాట్లను తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్ష జవాబు పత్రాల వాల్యుయేషన్ కార్యక్రమం అత్యంత పగ డ్బందీగా జరగాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. స్పాట్ వాల్యయేషన్ కు వచ్చే ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు లేకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాలలో విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లపై అరా తీశారు. ఎక్కడ ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా ప్రశాంతవాతావరణంలో10వతరగతి పబ్లిక్ పరీక్షలను పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, డి.ఈ.ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ భి. పడాయిభి. కార్యక్రమపై శిక్షణ కార్యక్రమం



**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని హసనాపురం పంచాయతీ కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు వారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లక్కిరెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలోఅంగనవాడి టీచర్లకు పోషణభి. బడాయిబి. కార్యక్రమాంపైశిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగనవాడి సూపర్వైజర్లు సుజాతమ్మ. పద్మ జ రాణి. హుసేన మ్మ లు లు మాట్లా డుతూ గురువారం నుంచి ఈ నెల 20 గురువారం నుంచి శనివారం వరకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మొదటిరోజు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ పోషణభి బడాయి బి ముఖ్య ఉద్దేశం. బిడ్డ పుట్టిన ప్పుడు నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఆరోగ్యం. వారి విద్య అనేది ఎంతో అవసరం అనేది పుట్టిన బిడ్డ నుండి 3 సంవత్సరాలు లోపు పిల్లలకు నావచేత అనే 3నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ షీలా అనే కార్యక్రమం ద్వారా ఐదు రకాల అభివృద్ధిల గురించి అంగన్వాడి టీచర్లకు మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వడంజరుగుతుందిఅన్నారు. మండలం లోనిఅంగన్వాడి టీచర్లను రెండు గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ బీ పడాయి బీ శిక్షణ కార్యక్రమం: సిడిపిఓ రాజమ్మ



**కె.వి పల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కెవిపల్లి మండలంలోకేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పోషణ బీ పడాయి బీ శిక్షణ కార్యక్రమం వగల్ల కస్తూర్బా బాలికల పాఠశాలలో గురువారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కెవి పల్లి మండలంలోని 70 అంగన్ వాడి కేంద్రాల నుండి అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు. మొదటి రోజు శిక్షగా కార్యక్రమంలో 0- 6 సంవత్సరాల పిల్లలను పోషణ మరియు విద్య నేర్పించడం పిల్లలో ఉండే అభిరుచులను నేర్పించడం పిల్లలకు ఆటల ద్వారా, తినడం ద్వార, చూడడం ద్వారా,ప్రాజెక్టుల ద్వారా పిల్లలకు ఏ విధంగా విద్య నేర్పాలో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగినది. అలాగే ట్రైనింగ్ సంబంధి ంచిన మెటీరియల్ అను కూడా అంద జేయ డం జరిగిందని సిడిపిఓ రాజమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి పల్లి ఎంఈఓ రెడ్డి భాష, సిడిపిఓ రాజమ్మ, అంగన్వాడి సూపర్వై జర్లు అన్నపూర్ణ, శంకరమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సాయి సమన్వయ-2 కే 25 సదస్సుకు అపూర్వ స్పందన



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్మెంట్ విభాగపు ఆధ్వర్యంలో గురువారం నాడు, బిజినెస్ క్విజ్ ,ఆడ్ జాబ్, యంగ్ మేనేజర్ పేపర్ ప్రజెం టేషన్ వంటి అంశాలపై నిర్వహించిన సాయి సమ న్వయ-2కే25కార్యక్రమానికిఅపూర్వస్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బి. శంకర్ నాయక్ ప్రొఫెసర్ అండ్ డీన్, విశ్వం ఇంజ నీరింగ్కళాశాల,ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, మేనేజ్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ కే .ఇంతియాజ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ వ్యవస్థను పటిష్టపరిచి ఉత్పాదన పెంచడంలో మేనేజ్మెంట్ విభాగం కీలకమైనదని కాలేజీ స్థాయిలోనే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిం చడం ద్వారా వైవిధ్యమైన ఆలోచనలతో కొత్త ఆలోచన లకుఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని వివరించారు. ఉత్పాదకరంగంలోభారతదేశంప్రపంచదేశాల పెట్టుబడుల స్వర్గధామంగా ఉందని, కావున ఈ రంగంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువ అని తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కామర్స్, అకౌంటెన్సీ, బిజినెస్, బ్యాంకింగ్ మరియు మార్కెటింగ్ వంటి పలు విభాగాలలో మేనేజ్మెంట్ విద్యార్థుల పాత్ర కీలకమని వివరించారు. ప్రతి విద్యార్థి చదువుతున్న సమయంలో, వర్క్ షాప్ ,సెమినార్, క్విజ్ వంటి అంశాలలో పాల్గొని నైపుణ్యతను పెంచుకోవాలని సూచించారు. పట్టుదలతో అనుకున్నలక్ష్యాన్నిసాధించిఉన్నతశిఖరాలను అధిరోహిం చాలని, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ భరోసా కల్పిస్తున్నామని వివరించారు. మేనేజ్మెంట్ విభాగాధిపతి ఇంతియాజ్ మాట్లాడుతూ కళాశాలలో డిజిటల్ లైబ్రరీ, బోధన పరిశోధన రంగంలో అనుభవిజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని కావున విద్యార్థినీ విద్యార్థులు అవకాశాలను సద్వి నియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి రంగపుఅవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియజేశారు . ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు కడప జిల్లాలోని యోగి వేమన విశ్వవిద్యాలయం, విశ్వం ఇంజనీరింగ్ కళాశాల, శ్రీరామ



ఇంజనీరింగ్ కళాశాల, మదనపల్లి ఇన్స్టిట్యూట్ఆఫ్టెక్నా లజీఅండ్ సైన్స్ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలల నుండి సుమారు 92 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శంకర్ నాయక్ ను కళాశాల యజ మాన్యం సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారుల గుండెచప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు

– అన్నార్తుల ఆకలి తీర్చిన మదనపల్లి మహేష్ బాబు ఫ్యాన్స్




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వెండితెరపై సందేశాత్మక చిత్రాలు తీస్తూ నిజజీవితంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న సినీ హీరో మహేష్ బాబు.ఆంధ్ర హాస్పిటల్‌సౌజన్యంతోమహేష్‌బాబు ఫౌండేషన్ ద్వారా ఉచితంగా 4500 చిన్నారుల గుండె ఆపరేషన్లు పూర్తి చేసుకున్న సందర్భంగామదనపల్లి సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్‌హర్షంవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం మదనపల్లి సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ 4500 మంది చిన్నారుల గుండె చప్పుడుగా కొని యాడుతూ వేలాది కుటుంబాల్లో ఆనందం నింపిన సినీ హీరో మహేష్ బాబుకు పూలతో శుభాకాంక్షలు తెలిపి,అన్నార్తులఆకలి తీర్చడానికి మదనపల్లి ఆర్టీసీ బస్ స్టాండ్ హెల్పింగ్ మైండ్స్ ఫుడ్ బ్యాంకులోఆహారం అందుబాటులో ఉంచి అన్నార్తులఆకలి తీర్చా మని,తమఅభి మాన సినీ హీరో మహేష్ బాబు అభిమానులుగా తాము ఉండటం గర్వంగా ఉందని, గతంలో కూడాతామమహేష్‌బాబుపేరిట ఎన్నో సేవా కార్యక్రమాలుచేశా మని పేర్కొన్నారు. యోధ మార్షల్‌ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు సతీష్, మహేష్ బాబు సీనియర్ అభిమాని అఖిల్, యోధఅకాడమీచిన్నారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో కార్మికుడికి గాయాలు



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలం సాలాబాద్ గ్రామ పరిధిలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ పరిసర ప్రాంతంలో విద్యుత్ శాఖ గుత్తేదారుడు మనోహర్ రెడ్డి సబ్ స్టేషన్లో ఎల్సి తీసుకొని గురువారంకార్మికునితోవిద్యుత్ మరమ్మత్తులు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో బీహార్ కు చెందిన కార్మికుడు ఆ ప్రాంతంలో విద్యుత్ మరమ్మత్తులు చేస్తూ ఉండగా విద్యుత్ షాక్ కొట్టడంతో పైనుంచి కిందపడి గాయపడ్డాడు.సబ్‌స్టేషన్‌లోఎల్ సి తీసుకున్నా కూడా ఏ విధంగా షాక్ కొట్టిందని పలువురు అంటున్నారు.సబ్‌స్టేషన్‌లోబాధ్యతలు నిర్వహిస్తున్న ఆపరేటర్ ,లైన్మెన్ లోపమే అయ్యి ఉంటుందని అంటున్నారు.. కావున సంబంధిత విద్యుత్‌అధికారులుఈదురదృష్ట సంఘటనకు కారణాలు తెలుసుకొని సమగ్ర దర్యాప్తు చేసి నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం

– సిడిపిఓ టి పి సౌభాగ్యమ్మ

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ రైల్వేకోడూరు ప్రాజెక్టు పరిధిలోని మండలంలోని ముక్కవారి పల్లి లోని ఏసిడిపిఓ టి సరళాదేవి ఆధ్వర్యంలో పోషణ్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన ద్వారా అంగన్వాడీ కార్యకర్తల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది, మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా పోషణ భి పడాయిబి ఆవశ్యకత గురించి ఈసీసీఈ గురించి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణను ప్రారంభించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సిడిపిఓ టిపి సౌభాగ్యమ , ఏసిడిపిఓ టి సరళ దేవి, సూపర్వైజర్లు సి అనసూయమ్మ, ఎం గుణవతి , ఎం నిర్మల మరియు కె యశోద పాల్గొనడం జరిగినది.



## చేనేత కార్మికులకు చేయూత నిచ్చిన చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు,ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లోఒక్కటొక్కటినెరవేరుస్తూకుల మతాలకు అతీతంగా ముందుకు సాగుతూ మరిన్ని సంక్షేమలకు ప్రజలకు అందిస్తూ, చేనేత కార్మికుల ఇంటి నిర్మాణానికి అదనంగా 50 వేల రూపాయలు సహకారం అందించేందుకు, అంతేకాకుండా చేనేత కార్మికులకు జీఎస్టీ రియంబర్స్మెంట్ అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,తెలుగుదేశం పార్టీ జాతీయ చేనేత రాష్ట్ర అధికార ప్రతినిధి పోలిశెట్టి సురేంద్ర అన్నారు. తిరుపతి రోడ్డు మార్గంలోని హెరిటేజ్ ఎదురుగా చౌడేశ్వరి చేనేత నగర్ లో ఉన్న చౌడేశ్వరమ్మ ఆలయం ఎదురుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి చేనేత కార్మికులు, మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పోలిశెట్టి సురేంద్ర మాట్లాడుతూ చేనేత కళాకారులకు 200 యూనిట్లు పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రతిపాదనకు చంద్రబాబు అధ్యక్షతన సమావేశమై మంత్రి మండలిలో ఆమోదముద్ర వేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కూటమిప్రభుత్వంఅధికారంలోకివచ్చిన 9 నెలల్లోనే ఇచ్చిన హామీలను మంత్రిమండలిలో కార్యరూపం దాల్చి పెట్టడం ఎన్డీఏ ప్రభుత్వానికి నిబద్ధతకు నిదర్శనమని ఆయన అన్నారు.అలాగే యువ గళం పాదయాత్రలో చేనేత కార్మికులకు చేయూత నివ్వాలని విద్యాశాఖ, అండ్ ఎలక్ట్రానిక్ మంత్రి యువనేత నారా లోకేష్ చేనేత కార్మికుల వస్త్రాలునేసేవారిజీవితాలలోకష్టాలు చూశారని, ధర్మవరం, వెంకటగిరి చేనేతల కార్మికులు పడుతున్న ఇబ్బందులు చూశారని చేనేతలకు ఉచితవిద్యుత్ ఇస్తామని అప్పుడే హామీ ఇచ్చారని ఆయన అన్నారు. అలాగే చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుందని చేనేత కార్మికులకు భద్రత భరోసాిస్తున్న చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేనేత కార్మికులు, రైతులు, పంచాయతీ కార్మికులపై సందర్భం వచ్చినప్పుడల్లా అసెంబ్లీలో వారి సమస్యలపై మాట్లాడడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిందని కార్మికులు పట్ల ఆయ నకున్న అభిమానం, ఆయన వాయిస్ అందరిలోకి తీసుకొనిపోవడం, ఆయన గళాన్నివినిపించడంహర్షణీయమనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మడక మదన్మోహన్, రిటర్డ్ టీచర్ వెంకట్రామయ్య, జోకా నాగరాజా, దొండ్ల ఈశ్వరయ్య, జ్యోతి, తులసి కుమారి, చేనేత కార్మికులుపాల్గొన్నారు.

# నోటి శుభ్రత – ఆరోగ్యానికి భద్రత




**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవమును పురస్కరించుకొని కంభంవారిపల్లి మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పీలేరు సామాజిక వైద్యశాల దంత వైద్య నిపుణురాలు డాక్టర్ మానస గంగా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు నోటి ఆరోగ్యము, నోటి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడమే ఈ "వరల్డ్ ఒరల్ హెల్త్ డే" యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. "సంతోషకరమైన నోరు – సంతోషకరమైన మనసు" అనే నేపథ్యంతో అవగాహన కల్పిస్తున్నామన్నారు. దంతాలు, చిగుళ్ళు మరియు నాలుక ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోకపోతే దాని ప్రభావం శరీరంలోని అన్ని అవయవాల పైన పడుతుందని, అంతేకాకుండా మధుమేహము, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు. దంతాలు, చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి నోటి పరిశుభ్రతను ఎలా నిర్వహించాలో ప్రాక్టికల్ గా డెమో ద్వారా చేసి చూపించారు. ప్రతిరోజు రెండుసార్లు, రెండు నిమిషాల చొప్పున బ్రష్ చేసుకోవాలన్నారు. చిగుళ్ళకు 45 డిగ్రీల కోణంలో బ్రష్ ను ముం దుకు వెనక్కు కదపాలని, దంతాల బయట వైపు, లోపల, నమిలే భాగాలలో బ్రష్ చేయాలని తెలియజేశారు. నాలుకను శుభ్రం చేయ డం వల్ల దంతక్షయానికి కారణమయ్యే బ్యాక్టీరియాను నియంత్రించవచ్చునని, నోటి దుర్వాసనను పోగొట్టకొవ దంతో పాటు రుచిని మరింత మెరుగ్గా ఆస్వాదించవచ్చునని తెలియజేశారు. ఎక్కువగా తీపి పదార్థాలను తీసుకోరాదని, కాఫీ టీ, పుల్లటి డ్రింకులను తాగినప్పుడు నోరు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఆహారం తిన్న వెంటనే నోటిని పుక్కిలించడం అలవాటు చేసుకోవాలని, వెచ్చని నీటిలో ఉప్పు కలిపి పుక్కిలించడంచాలాఉపయుక్తమని తెలిపారు. ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని, ముఖ్యంగా కాల్షియం అధికంగా ఉండే చీజ్, పెరుగు లాంటి ఆహారం దంత ఆరోగ్యానికి మంచిదని తెలిపారు. కనీసం ఆరు నెలలకు ఒక్కసారైనదంతవైద్యనిపుణులు సంప్రదించడం మంచిదని తెలిపారు. వైద్యాధికారులు డాక్టర్ అర్చన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సైతం దంత వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వారానికి ఒకసారి దంత వైద్య నిపుణుల సేవలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా కల్పిస్తున్నదని, అందులో భాగంగా ప్రతి గురువారం దంత వైద్య నిపుణులు గర్నిమిట్టకు విచ్చేసి సేవలందిస్తారని, కావున వారి సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు భాగ్యలక్ష్మి, రమాదేవి, రుక్మిణి, పురుషోత్తం, ఆరోగ్య సిబ్బంది రమణి, కవిత, స్వర్ణలత, భానుప్రియ మరియు సుబ్బమ్మ పాల్గొన్నారు.

## బిసి గురుకుల పాఠశాల,కళాశాల నందలూరులో ప్రవేశానికి గడువు పెంపు...

– ప్రిన్సిపాల్ నాగేశ్వరీ

**నందలూరు మేజర్ న్యూస్:** మహాత్మా జ్యోతిబాఫూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికలు), నందలూరు నందు 5వ, 6వ మరియు ఇంటర్మీడియట్ తరగతులలో ప్రవేశాలకు గడువును మార్చి 15 నుండి మార్చి 25 వ తేదీ వరకు పొడిగించడమైనది. ఔత్సాహికులు %ఎయజుఖజుఎషఎతీవఅం.ఖజుఎఙ– oo.అఅ% వెబ్సైటు నందు పొందు పరిచిన ఖాళీలను చూసి దరఖాస్తు చేసుకోగలరని ప్రిన్సిపాల్ నాగేశ్వరి గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గురువారం మాట్లాడుతూ నందలూరు పాఠశాల మరియు కళాశాల యందు అధునాతన పద్దతిలో అనుభవజ్ఞులు అయినటువంటి ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన, ఉచిత కంప్యూటర్ విద్య, లైబ్రరీ, ల్యాబ్స్, సబ్జెక్టు క్లబ్స్, రుచికరమైన మరియు పౌష్టిక ఆహారం, ఆహ్లాదకరమైన వాతావరణం, జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలకు తర్ఫీదు మరియు విశాలమైన క్రీడా ప్రాంగణం వంటి సదుపాయాలు కలవు. ముఖ్య గమనిక ఏమనగా ఆన్లైన్ లో అప్లై చేసి పరీక్ష రాసి ఉత్తీర్ణులైన వారికే మాత్రమే పాఠశాలలో మరియు కళాశాలలో అడ్మిషన్స్ ఇవ్వబడును. ప్రిన్సిపాల్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నాగేశ్వరి

# వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వ ప్రోత్సాహకాలు : ఎంపీడీవో రాధాకృష్ణ





**నందలూరు మేజర్ న్యూస్:** వెనుకబడిన తరగతుల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం వారి అభివృద్ధి కోసం 135 రకాలు చేనేత పనిముట్లను అందివ్వడం జరుగుతుందని ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాల యంలో గల సమావేశ భవనంలో వెనుక బడిన తరగతుల ప్రజల కు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 135 రకాల చేనేత పనిముట్లను నేరుగా ఎవరైతే అర్హులు గా ఉన్నారు వారికి ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఇందుకోసం సచివాలయంలో గల డిజిటల్ అసిస్టెంట్ లేదా పంచాయతీ కార్యదర్శి కి తమ అప్లికేషన్లను ఇస్తే వాటిని మేము ఈనెల 24,25 తేదీలలో జరిగే జిల్లా కలెక్టర్‌సమావేశంలోఅందివ్వడం జరుగు తుందని తెలిపారు. ఇం దులో బీసీ- ఎ, బిసి - బి, బిసి - డి, బిసి - ఇ సబ్ కాస్ట్ ఉన్న వారికి అందులోను కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ అవకాశం కలిగి ఉంటుందని అన్నారు. అలాగే ప్రభుత్వం అందించే పనిముట్లు కాకుండా తామచేసే పనికి సంబంధించిన పనిముట్లు కావాలంటే కూడా ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈనెల 22 లోపల సచివాలయాల్లో తమ పేరు నమోదుచేసు కోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్ర మంలో ఈఓపిఆర్డి సునీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ప్రజలు పాల్గొన్నారు.

# హెచ్ఎన్ఎస్ఎస్ లైనింగ్ పనులను గడువులోగా పూర్తి చేస్తాం

– తెలుగు గంగా ప్రాజెక్టు సీఈ వరప్రసాద్,హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ విఠల్ ప్రసాద్ వెల్లడి






**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాలువకు జరుగుతున్న లైనింగ్ పనులు ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా పూర్తిచేయాలన్న లక్ష్యంతో అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం తిరుపతి తెలుగు గంగా ప్రాజెక్టు సీఈ వరప్రసాద్ హెచ్ఎన్ఎస్ఎస్ అధికా రులతో కలిసి పుంగనూరు ఉపకాలువ లైనింగ్ పనులను పరిశీలిం చారు. కుప్పం, పలమ నేరు, పుంగనూరు, మదనపల్లి, బి.కొత్తకోట, పిటియం మొలకలచెరువు వరకు జరుగుతున్న లైనింగ్ పనులను పరిశీలించారు. మార్గమధ్యంలోని చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి అక్కడే విలేకరుల సమావేశంలో సీఈ వరప్రసాద్ మాట్లాడారు.మే 31 లైనింగ్ పనులను పూర్తిచేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు టార్గెట్ పెట్టారని చెప్పారు.టార్గెట్ ప్రకారం కొంత ఆలస్యమైనా జూన్ 10 లోపు ఈ పనులు పూర్తిచేస్తామని తెలి పారు. రాత్రింబవుళ్లు లైనింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుం టున్నట్లు చెప్పారు.అధునాతనమైన మిషనరీలతో ఈ పనులను వేగవంతంచేస్తున్నట్లుపేర్కొన్నారు.ఎలాంటినీటి ఆధారం లేని వర్షాధార ప్రాంతమైన తంబళ్లపల్లి,మదనపల్లి, పుంగనూరు, పల మనేరు, కుప్పం నియోజకవర్గల్లో తాగు,సాగునీటి సమస్యను పరి ష్కారం చేసే దిశగా ప్రభుత్వం ప్రాధన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఒకరకంగా చెప్పాలంటే ఈ హంద్రీనీవా కాలువను వరంగా భావించాలని సీఈ వరప్రసాద్ చెప్పారు.శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని కాలువ ద్వారా తీసుకొచ్చి చెరువులకు నింపే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారంచుట్టిందనిపేర్కొన్నారు.ఈదశగాలైనింగ్‌పనులను పూర్తిచేసేలా కుప్పం బ్రాంచ్ కెనాల్ కు రూ.169 కోట్లతో రిత్విక్ ప్రాజెక్ట్,పుంగ నూరు ఉపకాలువ పనులను రూ 480.22 కోట్లతో నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ చేపడుతున్నట్లు తెలిపారు.మొత్తం 282 క్యూసెక్కుల నీటిని ఈ కాల్వ ద్వారా తీసుకొస్తున్నట్లు పేర్కొ న్నారు.లైనింగ్ పనులు పూర్తయితేవేగంగానీళ్లురావడం,నీళ్లుఇంకిపోకుండా,వృధా కాకుండా అరికట్టేఅవకాశంకలుగుతుందన్నారు.ఈఏడాదిలోపు శ్రీశైలం ప్రాజెక్టు ద్వారానీళ్లనుతీసుకొస్తున్నట్లుచెప్పారు. మదనపల్లి పట్టణంలో నెలకొన్న మంచినీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యే అవకాశం ఉందని తెలిపారు.చిప్పిలి,గుంటివారిపల్లిసమ్మర్‌స్టోరేజ్‌ట్యాంకులు,నీటిశుద్ధిప్లాం ట్లుపనులుఇంకాపూర్తికావాల్సిఉందని,ఈ పనులను కూడా త్వరగా పూర్తిచేస్తామనివెల్లడించారు. ఈమార్గ మధ్యంలోనేకాట్లాట పల్లి వద్దని ర్మించినస్వరంగామార్గాన్నిఅధికారులుపరిశీలించారు. హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్.ఈఆర్.విఠల్‌ప్రసాద్,క్వాలిటీకంట్రోల్,డిజైన్‌ఈఈ చంద్ర శేఖర య్య,ఈఈనీలకంఠరెడ్డి,డిఈ,ఏఈ,ఎన్సిసిఅధికారులు పాల్గొన్నారు.

# ఆటో ఢీకొని ఇద్దరికీ గాయాలు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం రాచంవాండ్ల పల్లె దగ్గర ద్విచక్ర వాహనం ను ఢీకొని ఈశ్వరయ్య (30) అనే వ్యక్తికి కాలు పై చక్రం ఎక్కడంతో నుజ్జు నుజ్జు యింది.అతని భార్య వీర కుమారి (25) తలకుతీవ్ర గాయాలు అయ్యాయి వివరాలు ఇలా ఉన్నాయి. సంబేపల్లి మం డలం శెట్టిపల్లి గ్రామం నాయనా వారి పల్లికి చెం దిన ఈశ్వరయ్య వారి దంపతులు ద్వి చక్రవ హణంలో సుండు పల్లి మండలం మడి తాడు గ్రామం నాయ నవారిపల్లి కు వెళు తుండగా మార్గమధ్యంలో సుండుపల్లి నుంచి రాయచోటికి వెళ్తున్న ఆటో రాచం వాండ్ల పల్లి దగ్గర రోడ్డు ప్రమాదం జరి గింది. వెంటనే108వాహనంద్వారా రాయ చోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. వైద్యులు సూచనలు మేరకు తిరుపతికి రిఫర్ చేశారు.

# ఈ నెల 22 నుండి కేజీబీవీల్లో ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరణ

**రామాపురం మేజర్ న్యూస్ :** రామాపురం మండల పరిధి లోని కేజీబీవీల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గానూ 6,11 తరగతుల్లో ప్రవేశాల కోసం, బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలని చేసుకోవాలని కస్తూర్బా ప్రిన్సిపాల్ పుష్పలత అన్నారు. ఆన్ లైన్ దరఖాస్తులు ఈ నెల 22 వ తేదీ నుండి ఏప్రిల్ 11 వరకు అంద ుబాటులో ఉంటాయని అన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి,మైనారిటీ,బి.పి. ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తు https://apkg-bv.apcfss.in/ సైట్ ద్వారా పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# డివైడర్ పైకి దూసుకెళ్లిన లారీ



**రాజంపేట మేజర్‌న్యూస్:** కడప- రేణిగుం ట జాతీయ రహదారిలో రాజంపేట పట్టణం ఎన్టీఆర్‌సర్కిల్‌సమీపంలోఒకలారీ గురువా రంతెల్లవారుజామున డివైడర్ పైకి దూసుకెళ్ళి నట్లు స్థానికులు తెలిపారు. అయితే లారీలో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదని వారు తెలిపారు. రేణిగుంట నుండి కడపకు లారీవెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఇక్కడ ఇలాంటిప్రమాదాలుగతంలోచాలా జరిగా యనిస్థానికులుతెలిపారు.డివైడర్‌ఎత్తు లేకపో వడంవల్లరాత్రిపూటగమనించకఇలా ప్రమా దాలు జరుగుతున్నాయని వారు తెలిపారు.

# ఆరిఫుల్ల రుణపడి ఉంటాం గ్రామ ప్రజలు



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** లక్కీరెడ్డిపల్లి మండలం మైనార్టీ నాయకులు కొత్త యువతరానికి పునాది వేసిన షేక్ ఆరిఫుల్ల గురువారం జరిగిన బస్టాండ్ గేట్ వేలంలో ఒక లక్ష 401000 సామాన్య ప్రజలు దృష్టిలో పెట్టుకుని మండలంలో వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి గాడిలో నడిపించాలని తపనతో ఆశయాలను ముందడుగులు వేస్తూ వారి సొంత నిధులతో దకించుకొన్ని అందరికి సేవ చేయాలనీ ఆలోచనతో పేద ప్రజల గెలుపుకోసం తోపుడు, బండ్లు,ఆటో,లారీలకు ఉచితగా సాకర్యలు కలిపించి వేదిక ద్వారా ప్రకటించడం జరిగింది, వారు చేసిన సేవకు ఎల్లపుడు గుర్తుపెట్టుకుంటూ గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

# మీసేవ కేంద్రాల సర్వీసుల పునరుద్ధరణపై హర్షం



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో మీసేవ కు ఉన్న పలు సర్వీసులను తొలగించి సచివాల యాలకు కేటాయిం చిన విషయం విధితమే. కాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రి తిరిగి పునరుద్ధరిం చడం పై పట్టణంలోని మీసేవ కేంద్రాల నిర్వహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం మీ సేవ సంఘంరాష్ట్రఆర్గనైజింగ్‌సెక్రటరీనాగేంద్రబాబు మాట్లాడుతూ మీసేవ కేంద్రంలో సేవలకు సంబంధించి పలు సర్వీసులు తొలగించడం వలన ఆర్థికంగా తాము ఇబ్బందులు ఎదుర్కొన్నామని అయితే తమకు తిరిగి సర్వీసులు పునరుద్ధరించడంపై చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ మేరకు లోకేష్ కు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# 590 మార్కులు సాధించిన విద్యార్థిని శ్యామ్‌కు 20 వేలు నగదు బహుమానం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ హై స్కూల్‌లో 2023,2024వ సంవత్సరంలో జి. శ్యామ్ పదవ తరగతిలో 590 మార్కులు సాధించిన సందర్భంలో ఇదే పాఠశాలకు చెందిన బాబు,శ్రీనివాసరాజు లు పాఠశాల నుండి పదివేల రూపాయలు నగదును శ్యామ్‌కు అందజేశారు. అదే విధంగా ఆర్ఎస్ రోడ్డులో ఉన్న శిరిడీ సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అనంతరాజు చెంగల్ రాజు పదివేల రూపాయలను గురువారం శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో శ్యామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సాయి బాలాజీ పాఠశాల అధినేతలు పోకల బాబు, ఉప్పలపాటి శ్రీనివాసరాజు లు మాట్లాడుతూతమపాఠశాలలో590 మార్కుల కు పైగా సాధించిన ప్రతి విద్యార్థి, విద్యా ర్థినులకు ప్రతి ఏటా నగదు ప్రోత్సాహాన్ని అందజేస్తున్నామనివారుఅన్నారు.అదే విధం గాశ్రీ షిరిడి సాయి కళాశాల యాజ మాన్యం కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులుఅందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు విద్యలో చక్కటి మార్కులతో ఉత్తీర్ణతసాధిస్తే తల్లితండ్రులకు, గురువులకు, పాఠశాల యాజమాన్యానికిమంచిగుర్తింపు వస్తుందని వారు కొనియాడారు.ఈ కార్యక్ర మంలో హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది సురేంద్ర, వెంకట సుబ్బయ్య, హరినాథ్, వినోద్, లీలావతి,చామంతి పాల్గొన్నారు



# అపరిశుభ్రతపై చిట్వేల్ అధికారుల నిర్లక్ష్యం

### కలెక్టర్ సారు మీరైనా చిట్వేలు మండల అధికారులకు ఆదేశాలు ఇవ్వండి



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చి ప్రతి నెల మూడవ శనివారం పరిశుభ్రతపై స్వచ్ఛంధ్రా స్వచ్ఛ దినస్ కార్యక్రమం నిర్వహించాలని తెలియజేస్తూ ఉంటే అధికారులు మాత్రం చలనం కనపడటం లేదు అంబేద్కర్ సర్కిల్ మరియు కళ్యాణ మండపం పరిసర భాగాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు మెయిన్ రోడ్డు దగ్గరలో ఉన్నప్పటికీ కనీసం పరిశుభ్రతపై మండల స్థాయి అధికారులకు తొలగించాలని ఆలోచన కూడా రాకపోవడం ఎంతవరకు సమంజసం అని తీవ్ర స్థాయిలో మండల ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశాలు ఇస్తున్నప్పటికీ చిట్వేలి మండల అధికారులకు అవి పూర్తిగా అర్థం కావడం లేదు మండల కార్యాలయాల సముదాయములోని వారి కార్యాలయ పరిసరాలు కూడా అపరిశుభ్రంగా ఉన్నాయి అంటే ఆ కార్యక్రమం పట్ల వారి యొక్క నిర్లక్ష్యం ఏ పాటితో అర్థమవుతుంది తక్షణమే ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చొరవ చూపి వారిపై చర్యలు తీసుకోవాలని పై అధికారులు ఆదేశించిన ఆదేశాలను పాటించకపోతే 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ ఎలా సాధ్యమవుతుందని ఆగ్రహ వేషాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు తక్షణమే పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యం ఇవ్వాలని ఆ దశలో ఆ దిశగా జిల్లా కలెక్టర్ మండల అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు

# వెలిగిల్లు సిపిడబ్ల్యూ స్కీంను పరిశీలించిన జడ్పీ సీఈఓ

### సురక్షిత మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు - వేసవి నీటి ఎద్దడి దృష్ట్యా నీటి దుర్వినియోగం అడ్డుకోండి





**గాలివీడు, మేజర్న్యూస్ :** కడప జిల్లా పరిషత్ సిఇఓ ఓబులమ్మ గురువారం గాలివీడు మండలంలోని వెలిగల్లు సిపి డబ్ల్యూఎస్ వాటర్ స్కీను సందర్శించారు. మండలంలోని 8 గ్రామ పంచాయతీలలోని 46 హ్యాబిటేషన్లకు మంచినీటి సరఫరా సవ్యంగా జరంగుతున్నదా లేదాయని ఆడబ్ల్యూఎస్ అధికారులను కార్యదర్శులను ఇంజనేరింగ్ ఆసిస్టెంట్లు లను అడిగి తెలుసుకున్నారు. రక్షిత మంచినీటి సరఫరా నిరంతరం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. నీటి సరఫరా లో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు మారుమూల ప్రాంతాలకు కూడా ఒకే విధమైన నీటి తరపున ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవా లని ఎక్కడైనా నీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఓబులమ్మతోపాటు ఎంపిడిఓ జవహర్ బాబు, సిపిడబ్ల్యూఎస్ డిఇ ఏఇ, లక్కిడిపల్లి ఆర్టీసీ ఎంపీడీవో యు ఆర్ డి పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పశువుల సంత - వేలం పాట



**రామాపురం మేజర్న్యూస్:** మండల కేంద్రంలో వారాంతపు శనివారంనిర్వహించేపశువులసంత2025-2026ఆర్థిక సంవత్సరం లో పశువుల సంతతో పాటు బస్టాండ్ గేటు వేలం గురువారం సాయంత్రం 3 గంటలకు సంత నిర్వహించే ప్రదేశంలో బహిరంగ వేలం నల్లగుట్టపల్లి సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి ఆదేశాల మేరకు సంత వేలం పాట నిర్వహించారు ఈ వేలం పాటలో 10మంది సభ్యులు పాల్గొన్నారు ఈ వేలం పాటలో పశువుల సంత కు కనపర్తి చంద్రశేఖర్ రెడ్డి రు 20. లక్షలు బస్టాండ్ గేటు సాకే వెంకటరమణ రు1.60 లక్షలు పాట పాడి దక్కించుకున్నాడు. పెద్దవి ఆవు గేదెకుఒక్కొక్క దానికి రు 40 రూపాయలు చిన్నవాటి పశువులు ఒక్కదానికి రు 20 రూపాయలు చొప్పున. అలాగే పెద్దవి మేక గొరకు రు 25 రూపాయలు చిన్న పిల్లలకు రు 10 రూపాయలు. బస్టాండ్ గెట్ కు బస్సు లేక లారీ టిప్పర్లు కు రు 15 రూపాయలు జీపు ట్రాక్టర్ ట్యాక్సకిరు10. ఆటోలకు రు 8 రూపాయలు చొప్పున. ఆర్టీసీ బస్సులు గవర్నమెంట్ జీపుకు మినహాయింపు ఉంటుందని డిపిఓ మస్తాన్వలి తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం రమేష్ రెడ్డిఈవోపీఆర్డిపట్నాయక్పంచాయతీకార్యదర్శి నాగరాజు పంచాయతీ కార్యాలయం సిబ్బంది పాటకు వచ్చిన పాఠదారులు పాల్గొన్నారు.

# సీనియర్ కార్యకర్తలను పట్టించుకోకపోవడం బాధాకరం

### - ములకలచెరువులో తెలుగు తమ్ముళ్ల నిరసన



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువు మండలంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలకు న్యాయం జరిగేనా 2019 నుండి 2024 వరకు వైఎస్ఆర్ పార్టీ నాయకులతో,అధికారులతో ఎన్నో కష్టాలు పడి ఎన్నో బాధలు పడి సర్పంచులుగా,ఎంపీటీసీలుగా పోటీ చేసి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న వ్యక్తులను ఈరోజు పట్టించుకునే నాయకుడు లేక ఇబ్బందిపడుతున్న తెలుగుదేశం సీనియారిటీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా తంబళ్లపల్లి నియోజకవర్గం కార్యకర్తలను పట్టించుకోని కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తంబలపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలను వారి సమస్యలను పరిష్కరాచాలని కోరారు. తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీని తెలుగుదేశం కార్యకర్తలను కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలను వదులుకుంటే పార్టీ దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేస్తూ నియోజకవర్గంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ గాని,పోలీస్ డిపార్ట్మెంట్ గాని ఏ ఆఫీసర్లు కానీ ఈకార్యకర్తలకు న్యాయం చేయటం లేదన్నారు. ఇక్కడున్న నాయకుడు వైఎస్సార్ నుండి వచ్చిన వారికే న్యాయం చేస్తూ వారికే పనులు చేస్తున్నారు.ఇప్పటికైనా గమనించి పార్టీని కార్యకర్తను ఆదరిస్తారని తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.

# కార్మికుడు కోసం కదిలిన డిపో

### - ఉద్యోగస్తున్నిపై దాడి హేయమైన చర్య - 10 మంది కలసి దాడి చేయడం నేరం

### - సమస్య ఉంటే మా దృష్టికి లేక పోలీస్లకు ఫిర్యాదు చేయాలి - డిపో మేనేజర్ రమణయ్య



మాట్లాడుతున్న డిపో మేనేజర్ రమణయ్య

**నందలూరు మేజర్ న్యూస్:** ఈనెల 16వ తేదీఆదివారంసాయంకాలం7:30 ప్రాంతం లో రాజంపేట డిపోకు చెందిన బస్సు కడప నుండి రాజంపేటకు వచ్చే సమయంలో ఇద్దరు ముస్లింస్ మహిళలు ఒక పిల్లవాడు కలిసి కడప నుంచి నదులు వరకు బస్సు సైకిల్ వాళ్లు టికెట్ కోసం రూపాయలు 500 ఇచ్చిన తిరిగి చిల్లర ఇవ్వలేదని కండెక్టర్నుఇస్తాను లే అగు అని అన్నందుకు కండక్టర్ దూషించాడని ఆ మహిళ వారి బంధువులుకి ఫోన్ చేసి నంధలురు బస్టాండ్ పిలిచి కండక్టర్ పైకి దాడికి ప్రేరేపించారని ఇది ఎంతవరకు సబబు డిపో మేనేజర్ రమణయ్య అన్నారు. బస్టాండ్లో బస్సు ఆగగానే దారుణంగా ముస్లిం యువకులు సుమారు పదిమంది కలిసి కండెక్టర్ పై దాడికి దిగారని నందలూరు పోలీస్ స్టేషన్లో కేసు ఫైల్ చేసామని అన్నారు. మాపై అధికారుల ఆదేశాల ప్రకారం గురువారం నందలూరు పోలీస్ స్టేషన్కు వచ్చి దాడికి తెగబడిన వారిపైన కేసు నమోదు చేయాలని నందలూరుపోలీసు వారికి లిఖితపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగిందని వారు చెప్పారు. సమస్య ఉంటే మా దృష్టిలో లేక పోలీసులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటారు అలా కాక వారంట వారు ఉద్యోగస్తులపై దాడికి తెగబడడం ఎంత దుర్మార్గమైన చర్య ఇలా ఉంటే ముందు ముందు ప్రజా సేవ చేసే రవాణా శాఖ కార్మికులు పనిచేయగలరా..? అన్ని ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్ ప్రశ్నించారు. ప్రజా శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తూ రవాణా వ్యవస్థ అభివృద్ధికి ములు స్తంభాలైన కార్మికులపై ఇష్ట ప్రకారం గుమిగుడి విధులు నిర్వహిస్తున్న ఒక కండక్టర్ ని దారుణంగా కొట్టి మరియు నీ చేతనైంది చేసుకో అని బెదిరింపులకు కూడా దిగినట్లు తెలిసి తోటి కార్మికుడిగా నేను దీని ఖండిస్తున్నానని శేఖర్ అన్నారు. ఇది పునరాగం కాకుండా పోలీస్ వారు దాడి చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని మా యూనియన్ తరపున కోరుకుంటున్నాం అన్నారు.ఎ ఎస్ ఐ సి వివరణ కోరగా: విధి నిర్వహణలో ఉన్న కండక్టర్ పై దాడి చేయడం అనేది చట్టరీత్యా నేరమని అందువల్ల డిపో మేనేజర్ మరియు తోటి కార్మికులు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని దీన్ని పూర్తి విచారించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఎ ఎస్ ఐ సుబ్బరాయుడు ఆయన తెలిపారు.

# అంగన్వాడీలకు నవచేతన - ఆదర్శీలపై శిక్షణా కార్యక్రమం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంమార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజుల పాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ బీ - పండాయి బీ (నవ చేతన - ఆదర్శీల) కార్యక్రమం పై శిక్షణా తరగతులు నిర్వహించమని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు చిట్వేలి వారి ఆధ్వర్యంలో వారీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఈ రోజు మొదటి రోజు శిక్షణా తరగతులను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ ఈ. నిర్మల జ్యోతి మాట్లాడుతూ 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న చిన్నారుల అభివృద్ధి ని నిర్ధారించడానికి నూతన విద్యా విధానం ద్వారా చిన్నారులకు ఆటాపాటలతో విద్య నేర్పే విధానం పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందనితెలిపారు.కార్యక్రమం లో రెండు(చిట్వేల్,పెనగలూరు)మండలాల సూ పర్వైజర్లువసుంధరమ్మ,రాజేశ్వరీ, విజ య కుమారి,విశాలాక్షి,సురేఖరాణి పాల్గొన్నారు.



# దండు మారమ్మ సన్నిధిలో జయచంద్ర రెడ్డి దంపతులు...



**కురబలకోట, మేజర్ న్యూస్:** కురబలకోట మండలంలోని ముదివేడులో శ్రీ ముదివేడు దండు మారెమ్మ జాతర వేడుకలకు బుధవారం రాత్రి తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆయన సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. నియోజకవర్గంలోని ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నట్టు తెలిపారు. ఆయన వెంట తంబళ్లపల్లె నియోజకవర్గం సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, మండలనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# చిప్పిలి గ్రామదేవత పాలేటి గంగమ్మ ఆలయానికి రూ.లక్ష విరాళం

– మాజీ సైనికులు మల్లికార్జున రెడ్డి,జయరామిరెడ్డిలు వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం,బెంగళూరు రోడ్డులోని, చిప్పిలి గ్రామదేవత గంగమ్మ పాలేటి గంగమ్మ ఆలయ అభివృద్ధి కోసం ఇద్దరు దాతలు ముందుకువచ్చారు.తమ గ్రామాన్ని, ప్రజలను అన్నివిధాలుగా ముందుకు నడిపిస్తున్న గ్రామదేవత పాలేటి గంగమ్మ ఆలయ అభివృద్ధికి మాజీ సైనికులు మల్లికార్జున రెడ్డి రూ.50 వేలు,ఎన్.జయ రామిరెడ్డి రూ.50 వేలు చెక్కును అంద జేశారు.ఈ చెక్కులను ఆలయ భక్త సంఘం ప్రెసిడెంట్ ఎన్.విశ్వనాథ్ రెడ్డికి అంద జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మానంకు ఈ నగదును అందజేసినట్లు తెలిపారు.అదేవిధంగా ఆ అమ్మవారికృపాకటాక్షాలతోప్రజలు సుఖసం తోషాలతో జీవించాలని ఆకాంక్షిం చారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు

## చిట్వేలిలో ఆధార్ కష్టాలు ప్రభుత్వాదార్ సెంటర్లో మూత



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్లు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును అప్డేట్ చేయించు కోవాలని ప్రభుత్వం పదేపదే హెచ్చరిస్తూ ఉన్నప్పటికీ ప్రత్యేకంగా క్యాంపులను ఏర్పా టు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్నప్పటికీ చిట్వేలి మండలంలో అసలు ఆధార్ సెంటర్లో పనిచేయకపోవడం పై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి ప్రభుత్వం నగిరిపాడు పోలేపల్లి చిట్వేలి ఆధార్‌సెంటర్లుసచివాలయాలలో మంజూరు చేసిన విషయం తెలిసినదే నగిరిపాడు పోలో పల్లి ఆధార్ సెంటర్లో నెలరోజుల పై నుండి పనిచేయకపోవడంతో కనీసం అధికారులు తిరిగి ఆధార్ సెంటర్ లను పునరుద్ధరిం చాలని ఆలోచన ఉందో లేదో తెలియదు కానీ ప్రజల కష్టాలు మాత్రం తీర్చేవారు అధికారులు ఇక్కడ కనబడడం లేదని ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తక్షణమే జిల్లాస్థాయి ఉన్నతాధికారుల స్పందించి ప్రభుత్వ ఆధార్ సెంటర్లు పనితీరు మెరుగుపరిచే విధంగా ఆదేశాలు జారీ చేసి నగిరిపాడు పోలోపల్లి ఆధార్ సెంటర్లో తిరిగి అమలులోకి తీసుకురావాలని ప్రజల్లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

## నేడు ఆదరణ పథకంపై అవగాహన సమావేశం

– ఎంపీడీవో ఫణి రాజకుమారి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్దవటం మండలంలోని బీసీ కులవృత్తులకు ఆదరణ పథకం కింద వృత్తికి అవసరమైన పనిముట్ల కోసం పలు సలహాలు సూచనలను రేపు మధ్యా హ్నం3గంటలకుఎంపీడీవోకార్యాలయంలో ఇవ్వడం జరుగు తుందని ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలిపారు.ఈ సమా వేశానికి నాయి బ్రాహ్మణులు,రజకులు,వడ్డెర, మత్స్యకారులు చేనేత, స్వర్ణకారులు,వడ్రంగి,కల్లుగీత, కుమ్మరి తదితర బీసీ కులాలకుచెందిన వారు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## అపరిశుభ్రతపై మండి పడ్డ ఎంపీడీఓ



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని జ్యోతి గ్రామంలో అపరిశు భ్రత నెలకొని ఉండటంతో ఎంపీడీఓ ఫణిరాజకుమారి గ్రామ కార్యదర్శి, హరిత రాయభారులపైమండిపడ్డారు.ఈ సంద ర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర. స్వచ్ఛ దివాస్ కార్యక్రమం లో భాగంగా జ్యోతి గ్రామంలో మీరు ఏమి చేశారని అన్నారు. గ్రామం లోని సిసి రోడ్లకు ఇరువైపుల ఉన్న పెడదిబ్బలు, చెత్తకుప్పలనువెంటనేతొలగించాలని ఆదేశించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను పూర్తిగా తొలగించాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. అలాగే గ్రామం లోని గృ హిణులు పొడిచెత్త, తడిచెత్తలను వేరు చేసి ప్రతి రోజు మీ ఇంటి వద్దకు వచే హరిత రాయభారుల వాహనంలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బమ్మ, మండల విస్తరణ అధికారి మహతాబ్ యాస్మిన్, పిఆర్ ఏఈ నాగరాజు, ఉపాధి హామీఏపిఓనరసింహులు,పంచాయతీకార్యదర్శులు యాకోబ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తతకు దారితీసిన చేపల చెరువు వేలంపాట

– గ్రామస్తుల కోరిక మేరకు వాయిదా వేసిన అధికారులు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంరాపూరి పల్లి సచివాలయం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న టిడిపి,వైసిపి శ్రేణులు భారీగా చేరుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొ న్నాయి. దీంతో పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. రంగసముద్రంచెరువు చేపల వేలంలో ధరావత్తు చేయడానికి బుధవారం ఆఖరి కావడంతో పెద్ద ఎత్తున ప్రజలు ధరావత్తు రుసుము చెల్లించడానికి రాపూరిపల్లి సచివాలయ కార్యాలయానికి వెళ్లారు.కొందరు కార్యాలయంలోనే తిష్టవేసి వేలంలో పాల్గొనకుండా తమను అడ్డుకున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.రాపూరివాండ్లపల్లి పంచాయతీ సెక్రెటరీ సురేఖ కనుసన్నలోనే ఈ తంతు మొత్తం జరుగుతోందని గ్రామస్తులు తెలిపారు.కార్యాలయంలోకి మీడియాను మరియు విలేకరులను కూడా అనుమతి లేదంటూ పెద్దతిప్పసముద్రం ఎస్.ఐ హుకుం జారీ చేశాడు.అధికారులు పంచాయతీ ఆదాయంపై దృష్టి పెట్టాలి కానీ,ఇలా ఏకపక్షంగా వ్యవహరించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పైస్థాయి అధికారులు చొరవ చేసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అందరూ వేలంలో పాల్గొనే విధంగా మరల ధరావత్తు చెల్లించుకునేందుకు అవకాశం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.గ్రామస్తుల సూచన మేరకు చెరువు వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# వేధింపులు తాళలేక టిడిపి నాయకుడి కుమారుడు ఆత్మహత్య

– జిట్టా వెంకటరమణ,తెదేపా నాయకుల పరామర్శ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం, తంబళ్లపల్లె మండలం చెట్లవారిపల్లి టీడీపీ బూత్ ఇన్చార్జి పెద్ద వీరభద్ర కుమారుడు,మాజీ ఎంపీపీ రెడ్డెప్ప బావమరిది నవీన్ కుమార్ (24) మండలంలో పుడమి కిసాన్ మార్ట్ కంపెనీలో అకౌంటెంటుగా పని చేస్తున్నాడు.ఈ పుడమి కిసాన్ మార్ట్ మేనేజర్ కృష్ణమూర్తి అనే అతను దాదాపు 25 లక్షలకి అవినీతికి పాల్పడ్డాడు.ఈ నగదు తగిన లెక్కలు చూపించకుండా ఏమీ ఎరగనట్లు ఉండిపోయాడు.ఇక్కడ అకౌంటెంటుగా పనిచేస్తున్న నవీన్ కుమార్ దుర్వినియోగం చేసిన రూ.25 లక్షలు చూపించాలని మేనేజరుని నిలదీశాడు.దీంతో మేనేజర్ కృష్ణమూర్తి నీవే ఆ నగదును మాయం చేశావని నవీన్ కుమారుపై నింద మోపాడు.దీంతో తీవ్ర మనస్తానికి గురైన నవీన్ కుమార్ (24) గురువారం అక్కడే దుకాణంలో ఉన్న పాయిజన్ తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఆత్మహత్య చేసుకున్న నవీన్ కుమార్ (24) మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న పెద్దమండ్యం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.వెంకటరమణ,రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,బిక్కా మధుకర్ యాదవ్,సుధాకర్ నాయుడు,నారాయణ వెళ్లి వివరాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులని పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనేజర్ కృష్ణమూర్తి గతంలో గ్రోమోర్ కంపెనీలో కూడా అవినీతి చేయడం వల్ల ఇతని అక్కడ నుండి బయట పంపించడం జరిగింద న్నారు.అతను వేధింపులకు ఓ యువకుడు బలికావడం బాధాకరమ న్నారు.సదరు వ్యక్తిపై పోలీసులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా నవీన్ కుమార్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# ఉపాధిలో అక్రమాలకు పాల్పడి వారిపై కఠిన చర్యలు

– సామాజిక తనిఖీ సిబ్బంది అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు – రైతులు, కూలీలు, లేకుండా అధికారుల తోనే సోషల్ ఆడిట్

– డిఆర్పీలు l నుండి 3 లక్షల వరకు వసూలకు పాల్పడినట్లు ఆరోపణలు – రీ ఎంక్వయిరీ చేయాలని పలువురు రైతులు అభ్యర్ధన




**లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ, జాతీయ ఉపాధి హామీపథం పనుల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ వెంకటరత్నం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపిడివో ఆవరణంలో 19 వ సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై 16 గ్రామ పంచాయతీలలో జరిగిన పనులపై ఈ నెల 05 నుంచి 19 వరకు సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవ త్సరంలో 1639 పనులకు గాను 15,3295610 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారు. మెటీరియ ల్ 4,093,5657 కోట్లు రూపాయలు మంజూరు అయాయి. ఉపాధి, పనులు ఉద్యానవన మామిడి చెట్లుకు సంబంధించి 11 వేల కోట్ల రూపాయలు పనులు మం జూరు అయాయి. ఈ సామాజిక తనిఖీకి 5 మంది డీర్పిలను నియమించారు. ఈ తనికీలల్లో ఎక్కువగా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు తనిఖీలో బయట పడ్డాయి కేవలం 16 గ్రామ పంచాయతీలలో జరిగిన అక్రమాల కు 43,243 రూపాయలు, ఏపిడి తనిఖీలో 1,91,425 రూపాయలు మాత్రమే రీకరీ చేశారు. ప్రతి గ్రామంలోను అక్రమాలు చోటు చేసుకోవడంతో ఇదే అసరాగా తీసుకొని డిఆర్పిలు ఉఫాది క్షేత్రస్థాయి సిబ్బందితో బ్యారాలకు వచ్నిట్లు ఉఫాది క్షేత్రస్థాం సిబ్బంది తెలిపారు. డ్వామా పీడి ఏపీడీ అధ్యక్షతన గ్రామాలల్లో జరిగిన పనుల అక్రమాలపై చదివి వినిపించారు. ప్రతి గ్రామంలోను లక్షల రూపాయలు అక్రమాలకు చోటు చేసుకున్నట్లు సామాజిక తనీఖీలో తేలాయి డిఆర్పిలు ముడుపులు తీసుకోని వందల రూపాయల అక్రమాలకు పాల్పడినట్లు లెక్కలు చూపించారు. దీంతో పక్కనే ఉన్న డ్వామా పీడి ప్రతి గ్రామం నుంచి అక్రమాలు బయటపడడంతో ఆగ్రహం వ్యక్త చేశారు గత ప్రభుత్వంలో ఉన్న ఉపాధి క్షేత్ర ఈ స్థాయి సిబ్బంది తమ ఇష్టానుసారంగా నిధులు దుర్వినియోగం చేశారని ఉపాది సిబ్బందిపై మండిపడ్డారు. గతంలో ఉన్న ఉఫాది క్షేత్రస్థా సిబ్బంది ఈ తప్పులు కప్పుపుచ్చుకోవడానికి ఒక్కోక్కగ్రామపంచాయతీనుంచిడిఆర్పిలకులక్షా50వేల రూపాలయులు నుండి3లక్షలముడుపులుఇచ్చినట్లుగతంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు గుట్టు బయట పెట్టారు మా వద్దనుంచి ముడుపులు తీసుకొని కూడా అక్రమాలుబయట పెడతారా ఈ కార్యక్రమంలో ఏపిడి నందకుమార్ రెడ్డి,వాటర్‌షెడ్ ఏపీ డి లక్ష్మీ నరసయ్య ఇంచార్జ్ ఎంపిడిఓ ఉషారాణి, ఏపిడిఓ డిల్లీబాబు, టిఏలు, క్షేత్రసాయి సిబ్బంది పాల్గొన్నారు.



# వివాహాలకు అనువైన మాసం ఏప్రిల్

– అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య పూర్వ అధ్యక్షులు ఎం.శ్రీనివాస శర్మ



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రానున్న ఏప్రిల్ మాసంలో పెళ్లిళు ముహూర్తాలు కుదరడం చాలా అరుదైన విషయమని అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య మదనపల్లె పూర్వ అధ్యక్షులు,విశ్రాంత ప్రధానో పాధ్యాయులు మునిగోటి శ్రీనివాస శర్మ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పెళ్లిళ్ల సీజన్ వచ్చిందంటే సాధారణంగా ఒక నెలలో రెండు,మూడు,లేదంటే ఐదు ముహూర్తాలు ఉంటాయి. కాని ఈ ఏప్రిల్ నెలలో వచ్చినన్ని ముహూర్తాలు గతంలో ఎప్పుడూ వచ్చి ఉండవన్నారు.ముఖ్యంగా పెళ్లి ముహూర్తాల తేదీలు, సమయాలు,పండితుల సలహాలు తెలుసు కుంటుం టాం.ఎవరింట్లోనైనా శుభ కార్యం చేయాలంటే ముహూర్తం చూడటం మన సంప్రదాయం. ముఖ్యంగా పెళ్లిళ్లకు కచ్చితంగా శుభముహూర్తం చూస్తారు.కొంత మంది ముహూర్తం కుదరలేదని నెలల తరబడి పెళ్లిళ్లు వాయిదాలు కూడావేసుకొన్న సంఘటనలు విదితమే.కావున ముహూర్తాలకు అంత ప్రత్యేకత ఉంది.మరి 2025 ఏప్రిల్ నెలలో ఎన్ని పెళ్లి ముహూర్తాలు ఉన్నాయో తెలుసుకుందాం. హెూళీ వేడుకల సందర్భంగా కొన్ని రోజుల వరకు ముహూర్తాలు ఉండవు.ముఖ్యంగా పెళ్లిళ్లు చేయడానికి ఈ సమయం మంచిది కాదు.ఎందుకంటే ప్రస్తుతం మూఢం నడుస్తోంది.ఈ సమయంలో శుభకార్యాలు చేయకూడదు. ఈ మూఢం అయిపోయే నాటికి ఏప్రిల్ నెల ప్రారంభ మవుతుంది.ఆ నెలలో ఎన్నో శుభ ముహూర్తాలు ఉన్నాయి.ముఖ్యంగా పెళ్లిళ్లు చేయడానికి మంచి ముహూర్తాలు ఉన్నాయి.ఏప్రిల్ మాసంలో పెళ్లి ముహూర్తాలు నెల మొత్తం మీద 9 పెళ్లి ఉన్నాయి.ఇంత ఎక్కువగా పెళ్లి ముహూర్తాలు చాలా అరుదుగా వస్తుంటాయి. సాధా రణంగా పెళ్లి ముహూర్తం కుదరా లంటే చాలా అంశాలను పరిగణిం చాల్సి ఉంటుంది. జాతకాలు,గ్రహ స్థితులు,గోచా రాలు,తారాబలం, వధూవరుల గణన,రాశి ఫలాల పొంతన,ఇలా ఎన్నో అంశాలు కలిస్తేనే ఒక మంచి పెళ్లి ముహూర్తం సెట్ అవుతుంది.పెళ్లి వేడుక లకు ఏప్రిల్ నెలలో కచ్చితంగా మంచి ముహూర్తం కుదురు తుంది. ఇన్ని ముహూర్తాల్లో ఏదో ఒకటి కచ్చితంగా సెట్ అవుతుంది. ఏప్రిల్ నెలలో 13వ తేదీ వరకు మూఢం ఉంది.దీంతోపాటు సూర్యుడు కుంభరాశి నుంచి మీన రాశిలోకి ప్రవేశిస్తున్నాడు. అందు వల్ల 13 వరకు పెళ్లి ముహూర్తాలు లేవు.అంటే ఏప్రిల్ నెలలో సగం రోజులు పెళ్లి ముహూర్తాలు లేవు.నెల సగం అయిన తర్వాత నుంచి వివాహ ముహూర్తాలు ప్రారంభమయ్యాయి.అంటే కేవలం 16 రోజుల్లో 9 ముహూర్తాలు ఉన్నాయన్న మాట.పెళ్లి ముహూర్తాలు విశ్వావసు నామ సంవత్సరం చైత్ర మాసం,బహూళ పక్షం పాడ్యమి తిథి నుంచి మంచి ముహూర్తాలు ప్రారంభమవుతున్నాయి.ఏప్రిల్14(పాడ్యమి),ఏప్రిల్16 (తదియ), ఏప్రిల్ 18(పంచమి),ఏప్రిల్ 19 (షష్టి),ఏప్రిల్ 20(సప్తమి, అష్టమి), ఏప్రిల్ 21(అష్టమి,నవమి),ఏప్రిల్ 25(ద్వాదశి), ఏప్రిల్ 29(శుక్ల విదియ),ఏప్రిల్ 30 (శుక్ల తదియ).ఈ తేదీల్లో పెళ్లి ముహూర్తాలు ఉన్నాయి.జాతకరీత్యా ఈ తిథుల్లో ఏ నక్షత్రానికి మంచి ముహూర్తం సెట్ అవుతుందో పండితులను అడిగి ముహూర్తం పెట్టించుకోవాలని మునిగోటి శ్రీనివాస శర్మ సూచించారు.

# విద్యార్థుల్లో నైపుణ్యత పెంచడానికి వైజ్ఞానిక ప్రదర్శన

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులకు నైపుణ్యత పెంచడానికి వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ అన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతి కారి కృష్ణ, ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య ఈ కార్యక్రమానికి హాజరయ్యారు స్కూలు కరస్పాండెంట్ వినోద్ మరియు ఉపాధ్యాయులు వారికి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సమన్వయకర్త అతి కారి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో అద్భుతంగా వివిధ రకాల ప్రాజెక్టులు నమూనాలు ప్రదర్శించి వారి యొక్క ప్రాముఖ్యత తెలియజేశారని విద్యార్థుల్లో నైపుణ్యత పెంచడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ విద్యారంగంలో క్రీడా రంగాల్లో ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆయన అన్నారు ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ పచ్చదనం పెంచేలా వాటి నమూనా ప్రాజెక్టు అద్భుతంగా చేశారని అటవీ ప్రాంతం పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన చాలా బాగుందని ప్రాజెక్టులు నిర్మూలన చాలా చక్కగా ఉన్నాయని ఆమె విద్యార్థులను ఉద్దేశించి అన్నారు విశ్రాంతి ఉద్యోగి





ఎంఈఓ శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహనతో ప్రాజెక్టులు చాలా చక్కగా ప్రదర్శించారని ఉన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు